


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 31 అక్టోబర్ 2025







8లో..

## తిరుమలలో వైభవంగా పుష్పాల ఊరేగింపు

ఈనెల మూడు నుండి నేషనల్ సెంట్రల్ హెల్త్ మిషన్

## జిల్లాలో పర్యటన

2లో










ట్రాక్టర్ల రాకతో కూలీలకు పనులు కరవాయె!

# ఎడ్లు మాయమాయె.. నాగలి మూగబోయె..!




**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తరతరాలుగా వస్తున్న సాంప్రదాయ సేద్యం రాను రాను మసకబారిపో తోంది. ఆధునిక పద్ధతులు రైతుల ముంగిటకు రావడంతో కాడెద్దుల నాగలి వ్యవసాయం కనుమరుగవు తోంది. రుతుపవనాలు మొదలవ గానే రైతులు తమ వ్యవసాయ పొలాలను దున్నడానికి ఎడ్లతోపాటు నాగలని ఎత్తుకొని వ్యవసాయ పొలాలకు చేరుకునేవారు. పచ్చని పొలాల్లో నాగళ్ళతో కళకళలాడేవి. పచ్చని పంట పొలాల్లో పాటలు పాడుతూ, ముచ్చట్లు చెప్పుకుంటూ వ్యవసాయాన్ని సాగించేవారు. నెత్తి మీదకు పొద్దు రాగానే రైతులందరూ వ్యవసాయ పనులను ఆపి తమ వెంట తెచ్చుకున్న సద్ది అన్నం తినేవారు. దీంతో రైతులు తమ పొలంలో పడిన కష్టం మరచిపోయేవారు.

## జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆరణి

2లో..



## నేషనల్ అట్మాస్ఫిరిక్ రీసెర్చ్ లాబొరేటరీను సందర్శించిన కలెక్టర్



**రీసెర్చ్ స్కాలర్లు మరియు పోస్ట్-డాక్టరల్ పరిశోధకులు పరిశోధన అవకాశాలను సద్వినియోగం చేసుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలి.. జిల్లా కలెక్టర్**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** దేశంలో వాతావరణ అంతరిక్ష పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి పరిశోధన అభివృద్ధి కార్యకలాపాలను సాంకేతికత అభి వృద్ధి, జాతీయ అభివృద్ధికి ఉపయోగపడుతుందని, పరిశో ధన అవకాశాలను రీసెర్చ్ స్కాలర్లు, పోస్ట్ డాక్టర్ పరిశోద కులు సద్వినియోగం చేసుకోవాలని

మిగతా 8లో..

మొదటిపేజీ తరువాయి వార్తలు

## ఎడ్లు మాయమాయె.. నాగలి మూగబోయె..

ఎడ్లను, నాగలిని నీళ్ళు ఉన్న చెరువుల్లో, కుంటల్లో కి తీసుకువెళ్లి శుభ్రపరిచేవారు. ప్రతి ఇంటి గుమ్మం లో కాడెద్దులు దర్శనమిచ్చేవి. దీంతో రైతుల ఇంట ఆనందాలు వేళ్ళు విరిసేవి. కానీ రాను రాను జీవన శైలిలో మార్పులు చోటు చేసుకోవడం తో పాటు యంత్రాల ద్వారా వ్యవసాయం సాగించే పరిస్థితులు వచ్చాయి. దీంతో చిత్తూరు జిల్లాలో ఎడ్లతో వ్యవసాయ పనులు కొనసాగించే రైతులు అతి తక్కువ. యంత్రాలు ద్వారా పొలాల్లో వ్యవసాయాన్ని కొనసాగించ దంతో కూలీలకు పనులు దొరకని పరిస్థితి ఏర్పడుతోందని పలువురు అంటున్నారు. ట్రాక్టర్ ద్వారా వ్యవసాయాన్ని కొనసాగించినప్పటికీ ఎడ్లతో దున్నిన ఆనందం రావడం లేదని పలువురు రైతులు అంటున్నారు. యంత్రాలు వాడకం ఎక్కువ కావడంతో ఎడ్ల ద్వారా వ్యవసాయాన్ని కొనసాగించక పోవడంతో జిల్లాలో కాడెద్దులు సంఖ్య తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను దృష్టిలో ఉంచుకొని కాడెద్దుల వ్యవసాయాన్ని కొనసాగించే విధంగా రైతులను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని మేధావి వర్గం భావిస్తోంది.

## ఈనెల మూడు నుండి నేషనల్ సెంట్రల్ హెల్త్ మిషన్ జిల్లాలో పర్యటన



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నేషనల్ హెల్త్ మిషన్ సెంట్రల్ టీం ఈ నెల మూడో తేదీ నుండి 9వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్నట్లు డి ఎం అంటే హెచ్ ఓ సుధారాణి తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించినజూమ్ కాన్ఫరెన్స్ నిర్వ హించారు. జిల్లాలోని ఏరియా హాస్పిటల్లు, సిహెచ్సిలు ,జిల్లా ఆసుపత్రి, పిహెచ్సిలు ,ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, అంగన్వాడి సెంటర్లు సందర్శిస్తారు.కావున వైద్యాధికారులు వారు చేసే ప్రతి ఆరోగ్య సేవను క్వాలిటీ గా, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రికార్డులను అప్డేట్ చేసుకుని, పిహెచ్సి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, అన్ని ఆరోగ్య పరికరాలు, వ్యాక్సిన్ ఫ్రిజ్లు, డెలివరీ రూమ్ము, పరికరాలు, లేబరేటరీ పరికరాలు, మందులు అన్నింటినీ స్టాక్ ప్రకారం ఉంచుకొని పరిశుభ్రత మైంటైన్ చేస్తూ అన్ని రకాల జాతీయ కార్యక్రమాలపై ఐఇసి మెటీరియల్ డిస్ప్లే చేస్తూ, వారు అడిగే ప్రతి ప్రశ్నకు జవాబు ఇచ్చే విధంగా ముందే తర్ఫీదు కావాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే ఫండ్స్ ఏ విధంగా ఖర్చు చేస్తున్నది పక్కా రికార్డులను దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. మాత శిశు సంరక్షణలో తీసుకునే ఆరోగ్య సేవలను, సంక్రమణ, అసంక్రమణ వ్యాధులపై తీసుకుని ముందస్తు జాగ్రత్తలను,104 ఫిక్స్ డే హెల్త్ సర్వీ సెస్ పై, 108 సేవల వినియోగంపై, 102 సేవల వినియోగంపై, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల నిర్వహణపై, పి హెచ్ సి సిబ్బంది మరియు క్షేత్రస్థాయి సిబ్బంది అప్డేటెడ్ గా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటప్రసాద్ ,డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ గిరి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ నవీన్ తేజ్ రాయి, డాక్టర్ అనూష, శ్రీ వేణుగోపాల్, జార్జి, రోజా రాణి, శ్రీవాణి,కిరణ్ కుమార్, మానిటరింగ్ సిబ్బంది, పిహెచ్సి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# డబ్బులు ఇచ్చి పదవులు పొందాల్సిన అవసరం మాకు లేదు..

### ఎంపీపీ లతా బాలాజీ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** రాజకీయం చేస్తూ ప్రజలకు సేవ అందిస్తూ వస్తున్న ఆర్ శ్రీరామ నాయుడు కుటుంబానికి డబ్బులు ఇచ్చి పదవిని తెచ్చుకోవాల్సిన అవసరం లేదని ఎంపీపీ లతా బాలాజీ అన్నారు. గురువారం తమ గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాలసముద్రం ఎంపీపీ శ్యామల శివప్రకాష్ రాజు, తమ కుమార్తెకు వివాహం జరిగిన సందర్భం గా నియోజకవర్గంలో ఉన్న వైఎస్సార్ పార్టీ కుటుంబ సభ్యులకు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి హాజరైతే కొన్ని పత్రికలవారు రాజకీయ రంగులు పులిమి మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుటుంబానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని డబ్బులు ఇచ్చి ఎంపీపీ పదవి పొందారిని అలాగే మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి 40 లక్ష రూపాయలు తీసుకొని పదవులు ఇచ్చారని అసత్య కథనాలు అల్లడం సమంజసం కాదన్నారు. డబ్బులు ఇచ్చి పదవులు పొందాల్సిన అవసరం శ్రీరాముల నాయుడు కుటుంబానికి అవసరం లేదు. అదేవిధంగా డబ్బులు తీసుకొని పదవులు ఉండాల్సిన అవసరం నిజాయితీకి నిజాయితీకి బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటూ వస్తున్న కలతూర్ కుటుంబానికి లేదన్నారు. రాజకీయ చరిత్ర దానికి వ్యతిరేకంగా పనిచేసింది లేదన్నారు. తన తండ్రి చేసిన సేవలు గుర్తించి బాలాజీ నాయుడు ఎంపీపీ పదవి ఇచ్చారన్నారు. కార్వేటినగరం మండల పార్టీ పరంగా ఏ కార్యక్రమమూ జరిగిన శ్రీరాములనాయుడు కుటుంబ సభ్యుల చేతుల మీదుగా జరగాలి ఇదేనని గుర్తు చేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుటుంబానికి శ్రీరాముల నాయుడు కుటుంబానికి చిచ్చుపెట్టే వారిపై పరువు నష్ట దావా వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు దేశమ్మ మురుగయ్య నందిని సర్పంచులు శిలా రాణి పవన్ కుమార్ గోపి రాజారెడ్డి జేజేలు రెడ్డి, మురుగయ్య విజయ్ కుమార్ రెడ్డి ధనుంజయులు ఆకుల గోపి జేమ్స్ లోకనాథ నాయుడు శేషాద్రి గోపి వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పట్టణం లోతట్టు ప్రాంతాలలో తెదేపా నాయకుల పర్యటన



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణంలో మంథా తుఫాన్ కారణంగా కూలిన ఇండ్లుకు నష్టపరిహారం అందిందా లేదా అని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరం రమేష్ ఆధ్వర్యంలో పరిశీలించారు. రెవెన్యూ శాఖ అధికారులు సకాలంలో స్పందించారా శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పార్టీ నాయకులను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. అందులో భాగంగా భారీ వర్షాలు వలన నష్టపోయి నటువంటి నిర్వాసితులు ఇళ్ల వద్దకు శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, తెలుగుదేశం నాయకులు వెళ్లి వారికి ప్రభుత్వం తరపున అధికారులు సకాలంలో స్పందించారా అని అడిగి తెలుసుకోవడం జరిగింది, అనంతరం రెవెన్యూ శాఖ అధికారులతో మాట్లాడి కూలిపోయిన ఇండ్లకు త్వరతిగతిగా ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా చేయాలని కోరడం జరిగింది, అదేవిధంగా అక్కడున్నటువంటి నిర్వాసితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చినటువంటి అంశంలో భాగంగా కోర్టు ప్రహరీ గోడ మొత్తం కూలి పోయే దుస్థితిలో ఉంది అని, వృద్ధులు, చంటిబిడ్డలు, పాదచారులు, ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తూ ఉంటారు కనుక రాబోవు రోజులలో ఎలాంటి అసందర్భం జరగకుండా ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం కలగకుండా ఉండే విధంగా ఎమ్మెల్యే చొరవ చూపి చర్యలు తీసుకోవాలని అక్కడ ఉన్నటువంటి స్థానికులు తె.దే.పా నాయకులు దృష్టికి తీసుకురావడం జరిగింది, ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ, రాకేష్, నవీన్, వివేక్, తుమ్మ బాల తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి, మేజర్ న్యూస్:** ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ , సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 4వ తేదీ జాబ్ మేళా జరగ నుంది. జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన కార్యాలయంలో గురువారం సాయం త్రం విడుదల చేశారు. స్థానిక బాలాజీ కాలంలోని ఎస్ వి సి సి డిగ్రీ కళాశాలలో నవంబర్ 4 వ తేదీ ఉదయం 8 గంటలకు జాబ్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభించను న్నారు. చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత ఈ మేళాని వినియో గించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ మేళాలో 18 బహుళజాతి కంపెనీలు 860 ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూ లు నిర్వహి స్తాయని ఆయన చెప్పారు. రిజిస్ట్రేషన్ ను నవంబర్ 3వ తేదీ లోపు చేసుకోవాలని ఆయన కోరారు. :https://naipunyam. ap.gov.in/user-registration లింక్ను వినియోగించు కోవాలని ఆయన కోరారు. కాగా ఇతర వివరాల కోసం కాల్ సెంటర్ నెంబర్స్: 8143576866, 9988853335ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి లోకనాథం, ప్లేస్మెంట్ ఆఫీసర్ గణేష్, ఏపీ ఎస్ ఎస్ డి సి, కే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెక్టార్, రిజిస్ట్రార్ పదవులలో బీసీలను నియమించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాల యాలలో ఖాళీగా ఉన్న రిజిస్టర్ రెక్టలు పదవుల లో సీనియర్ బీసీ ప్రొఫెసర్లు కు అవకా శం కల్పిస్తూ నియమించాలని ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య మధు మూర్తిని మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో వినతి అందజేశారు. నారాయణ గౌడ్ మాట్లాడుతూ యూనివర్సిటీలో విసి, ఒసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఉంటే రెక్టారు లేదా రిజిస్ట్రార్ పదవిలో అర్హులైన బీసీ వర్గానికి చెందిన సీనియర్ ఆచార్యులను నియమించి సామాజిక న్యాయానికి పెద్దపీట వేయాలన్నారు. యూనివర్సిటీ పాలక మండలిలో కూడా సీనియర్ బీసీలకు ప్రొఫెసర్లను సభ్యులుగా నియమించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# గూడూరులో పోలీసుల రక్తదాన శిబిరం



**గూడూరు, మేజర్ న్యూస్** పోలీసుల అమరవీరుల దినోత్సవం-2025 సం రక్తదాన శిబిరం నిర్వహించారు. గురువారం గూడూరు సబ్ డివిజన్ పోలీసులు పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఇండోర్ ఆడిటోరియం ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గూడూరు డిఎస్పీ గీతా కుమారి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. సమాజ సేవ పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, సామాజిక సేవకులు, స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మొత్తం 200 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ కార్యక్రమం లో సిఐలు శేఖర్ బాబు, శ్రీనివాస్ రావు, హుస్సేన్ బాషా, ఎస్ఐ రూరల్ తిరుపతయ్య, ఎస్ఐ 2వ పట్టణం, వాకాడు ఎస్ఐ చిల్లకూరు ఎస్ఐ, సర్కిల్ సిబ్బంది మరియు విద్యార్థులు, రక్తదాన దాతలు పాల్గొన్నారు.

## బ్యాక్లాగ్ పోస్టులను టీటీడీలో భర్తీ చేయాలి

- డాక్టర్ బాణావత్ మునేంద్ర నాయక్.

**తిరుపతి రెవిన్యూ, మేజర్న్యూస్ .** తిరుపతిలోని పరిపాలన భవనంలో గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి అనిల్ కుమార్ సింఘాల్ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించడం జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్ ఈ సందర్భంగా ఈవో తో మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయాలి అని తెలియజేశారు. ఎస్సీ,ఎస్టీ కాలనీలో ఆల యాలు మరియు భజన మందిరాలు, టీటీడీ షాపింగ్ కాంప్లెక్స్ కేటాయించడంలో ఎస్సీ, ఎస్టీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి. గిరిజన గోవింద కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమం లో రాజ్ కుమార్, పాలకుంట శ్రీనివాసులు, పాల్గొన్నారు.


## వివాహ రిసెప్షన్కు హాజరైన ఎమ్మెల్సీ మురళీధర్, కొడవలూరు ధనుంజయ రెడ్డి



**కోట, మేజర్ న్యూస్** నాయుడుపేట బైపాస్ లో ఉన్న కె.ఎం.ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన కోట మండలం మద్దాలి గ్రామానికి చెందిన పచ్చా శివరామ్ నాయుడు కుమార్తె వెన్నెల మరియు వరుణ్ శ్రీనివాస్ రిసెప్షన్ వేడుకకు హాజరైన ఉమ్మడి నెల్లూరు జిల్లా శాసన మండల సభ్యుడు, గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మేరిగ మురళీధర్, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడవలూరు ధనుంజయ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తదితర ముఖ్య అతిథులు, నాయకులు పాల్గొన్నారు.

# వైభవోపేతం.. శ్రీ కల్యాణ వెంకన్న పుష్పయాగం..!

**వివిధ రకాల పుష్ప, పత్రాలతో స్వామికి నివేదన ఊరేగింపుగా తీసుకువచ్చిన చెవిరెడ్డి కుటుంబీకులు**





**చంద్రగిరి, మేజర్ న్యూస్** పరమ పవిత్రమైన కార్తీక మాసంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం పుష్ప యాగ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. పరిమళ భరిత సువాసనలు వెదజల్లే 14 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు. రంగు రంగుల పుష్పాలు, పత్రాల మధ్యన కొలువుదీరిన స్వామి, అమ్మవార్ల వైభవం భక్తులకు కనువిందు చేసింది. గత నెలలో నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాల్లో అర్చ కులు, ఉద్యోగులు, భక్తుల వల్ల తెలియక జరిగిన తప్పులు, దోషాల నివారణకై ఆలయంలో పుష్ప యాగం నిర్వహించడం ఆనవాయితీ. ఆలయంలోని కల్యాణ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారికి పుష్ప యాగ మహోత్సవంను కన్నుల పండువుగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవర్ల ను పట్టు వస్త్ర స్వర్ణాభరణాలతో అందంగా అలంకరించి వేద మంత్రాల నడుమ పుష్ప కైంకర్యం చేశారు. చామంతి, వృక్షి, సంపంగి, సెంటు జాజులు, పొగడ, రోజా, గన్నేరు, మల్లె, మొల్లలు, కనకాంబరం, తామర, కలువ, మొగలి రేకులు వంటి పుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ తదితర పత్రాలతో స్వామి, అమ్మవార్లను అర్చించారు. ఈ సందర్భంగా వేదపండితులు రుగ్వేదం, శుక్లయజుర్వేదం, కృష్ణ యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదా లను పఠించి స్వామి, అమ్మవార్లకు సాంత్వన కలిగింప చేశారు. ఆలయ అర్చక స్వాములు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో 20 సార్లు స్వామి, అమ్మవార్లను అర్చించారు. ఉత్సవమూర్తులకు నిండుగా పుష్ప, పత్రాలతో ముంచెత్తి నివేదన చేపట్టారు. ఆ తరువాత ఆలయ మాడ వీధులలో ఊరేగింపుగా బయలుదేరిన స్వామి, అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. ఈ పుష్పయాగంకు దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణా టక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి రక, రకాల పుష్పాలు, పత్రాలను తీసుకు వచ్చి యాగానికి విని యోగించారు. కల్యాణ వెంకన్న పుష్పయాగ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

### ఊరేగింపుగా తీసుకువచ్చిన చెవిరెడ్డి కుటుంబీకులు



శ్రీ కల్యాణ వెంకన్న ఆలయంలో జరిగే పుష్ప యాగానికి వినియో గించే వివిధ రకాల పుష్ప, పత్రాలను ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబీకులు గ్రామస్తులతో కలసి ఊరేగింపుగా తీసుకు వచ్చారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డిలక్ష్మీ, సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, మంజుల దంపతులతో పాటు గ్రామపెద్దలు, ఆలయ అధికారులు, సిబ్బంది పుష్పాలు, పత్రాలను గ్రామంలో ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చి స్వామి, అమ్మ వార్లకు నివేదించారు.

## నిజాయితీ చాటుకున్న యువకుడు

### రోడ్డుపై దొరికిన 17 వేల రూపాయలు బాధితుడికి అప్పగింత



**చిట్టమూరు మేజర్ న్యూస్** రోడ్డుపై దొరికిన 17 వేల రూపాయల నగదును పోగొట్టుకున్న వ్యక్తికి అందజేసి నిజాయితీ చాటుకున్నాడో వ్యక్తి. దీంతో నెట్టింట్లో ప్రశంసలు వెల్లువెత్తాయి. రోడ్డుపై నడుచుకుంటూ వెళు తుంటే డబ్బులు దొరికింది అంటే ఎలా ఉంటుంది. డబ్బంటే ఎవరికి ఇష్టం ఉండదు. 10 రూపాయలు నోటు దొరికితే ఇవ్వని రోజులివి. అలాంటిది ఆ యువకుడికి 17వేలు దొరికినా ఆశపడలేదు. ఇతరుల సొమ్ము నాకెందుకని బాధితుడికి అప్పగించాడు. చిట్టమూరు మండలంలోని మల్లాంకు చెందిన ఓ యువకుడికి రెండు రోజుల క్రితం రోడ్డు పక్కనే 17వేల రూపాయలు దొరికాయి. వెంటనే ఆ డబ్బులు పారేసుకున్న వ్యక్తి ఆధారాలతో తన ఫోన్ నెంబర్లను సంప్రదించి తీసుకెళ్లాలని సోషల్ మీడియా వేదికగా స్థానిక గ్రూపుల్లో పోస్ట్ చేశాడు. అది స్థానిక గ్రూపుల్లో వైరల్ అయ్యింది. దీంతో మండలం లోని అగ్రహారం గ్రామానికి చెందిన వ్యక్తి నగదుకు సంబంధించిన ఆధారాలు తెలియజేయడంతో అప్పగిం చినట్లు కూడా నెట్టింట్లో వైరల్ కావడంతో సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు అతని నిజా యితీపై ప్రశంసలు కురిపిం చారు. కలికాలంలో నీతి, నిజాయితీ, మానవత్వం ఇంకా ఉందనడానికి ఇటువంటి వ్యక్తులే నిదర్శనమని వైరల్ చేశారు.

## యస్‌ఎయల్‌సిఈఎఫ్ పాఠశాలలో ఆధార్ సెంటర్ ప్రారంభం



**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండల కేంద్రంలోని ఎస్ ఎ ఎల్ సి ఈ ఎఫ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రత్యేక ఆధార్ సెంటర్ ను ఎంపీడీవో సాయి ప్రసాద్, తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం కోసం ప్రత్యేకంగా ప్రారంభిస్తున్న ఈ ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ పుట్టిన చిన్న బిడ్డలు కు డేట్ అఫ్ బర్త్ తప్పులున్న సరి చేసుకోవచ్చని, అదేవిధంగా అడ్రస్ కూడా మార్చుకోవచ్చని ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆయన తెలియజేశారు, డ్రాఫ్ అవుట్ విద్యార్థులు కూడా మార్పులు చెరుకులు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఆనంద్, నసీం అలి, ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకుపోయిన ఉన్నతి రుణాలు కోటి రూపాయలు రికవరీ చేయండి.. ఏపిఎం పోలమ్మ

**వాకాడు, మేజర్‌న్యూస్** వాకాడు మండలం పరిషత్ కార్యాలయం ఆవరణంలో వెలుగు కార్యాలయంలోని ఏపిఎం పోలమ్మ ఆధ్వర్యంలో గురువారం మండల సమైఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ 2017 నుండి 2018 సంవత్సరంలో ఉన్నతి ద్వారా 405 సభ్యుల కు రుణాలు అందజేయడం జరిగిందని అన్నారు. 2017 నుండి 2018 వారికి ఇచ్చిన రుణాలు సుమారు ఒక కోటి రూపాయలు పైగా రికవరీ ఆగిపోవడం పై ఎంపీడీవో సీసీలపై మండిపడ్డారు, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉన్నతి విద్యలపై ఇచ్చినటువంటి రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలన్నారు, ఇప్పటివరకు ఆ రుణాలు ఏమైపోయాయని విషయంపై విచారణ చేపట్టాలన్ని, వెంటనే రుణాలను రికవరీ చేయాలని ఏపిఎం కు సూచించారు. ఈ సమావేశంలో ఏపిఎం పోలమ్మ, సీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యూరియా పంపిణీ





**చిట్టమూరు మేజర్ న్యూస్** మండలకేంద్రంలోని పిఏసిఎస్, యాకసిరి రైతు సేవా కేంద్రంలో గురువారం రైతులకు టోకెన పద్ధతిలో యూరియా పంపిణీ చేశారు. చిట్టమూరులో పిఏసిఎస్ అధ్యక్షులు గుండుబోయిన కస్తూరయ్య యాదవ్,తెదేపా మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడులు రైతులకు యూరియా పంపిణీ చేసి మాట్లాడారు. యూరియా కావల సిన రైతులకు టోకెన్ పద్ధతిలో ప్రభుత్వం అంది స్తోందన్నారు. ఆయా పంచాయితీల పరిధిలోని రైతు సేవా కేంద్రాలలో యూరియా అందుబా టులో ఉందని,కావలసిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం తెచ్చి తీసుకెళ్లాలన్నారు. ఒక ఎకరాకు మూడు విడతలుగా యూరియా పంపిణీ చేయనున్నట్లు తెలిపిన నాయకులు, అధికారులు గురువారం మొదటి విడతగా పంపి ణీ చేసినట్లు తెలిపారు. యాకసిరి రైతు సేవా కేంద్రంలో 1200 యూరియా బస్తాలను వాకా డు ఏఎంసీ చైర్మన్ మర్రి పోలమ్మ చేతుల మీదు గా రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో నిరంజన్ కుమార్, స్థానిక నాయకులు బసివిరెడ్డి కృష్ణారెడ్డి, కోట బిట్-2 ఎంపీటీసీ దారా సురేష్, శిఖామణి,వేగూరు గోపాలయ్య, గణపర్తి బాబు నాయుడు,తిరుపతి పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శి,అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,మండల రైతు అధ్యక్షులు దువ్వూరు సుధాకర్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్య క్షులు ఎస్ కె రషీద్,బీసీ సెల్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచు రామయ్య ఆచారి,మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు మేరిగల మధుసూదన్ యాదవ్, సీఈఓ లక్ష్మీప్రసాద్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఏపీ సంఘట మంత్రి మధుకర్‌కి ఘన స్వాగతం




**గూడూరు, మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ సంఘటన మంత్రి మధుకర్ జీ సింహపురి ఎక్స్ ప్రెస్ లో గూడూ రు కు విచ్చేశారు. ఆయనకు గూడూరు రైల్వే స్టేషన్ లో గూడూరు నియోజక వర్గ అర్బన్ మండల బీజేపీ నాయకులు శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మధుకర్ జీ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేర్చి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు, నాయకులు కృషి చేయాల న్నారు. మధుకర్ జీ కలిసిన వారిలో తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, గూడూరు టౌన్ అధ్యక్షులు కె దయాకర్, ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు, గుమ్మడి శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు ఎం రవీంద్రబాబు, వీరి బోయిన వెంకటేష్ యాదవ్, నియోజకవర్గ కో కన్వీనర్ కె నరేంద్ర, నగర ఓబీసీ అధ్యక్షులు కటకాలు సురేష్, నగర యువ మోర్చా అధ్యక్షులు, సిహెచ్ శివ, బిజెపి సీనియర్ నాయకులు మధిర సునీల్ కుమార్, రావుల శ్రీనివాస్ గౌడ్, కె చెంచు రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్** ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని యూనియన్ నియోజకవర్గ కార్యదర్శి కె నారాయణ పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 31న నిర్వహించే ఆవిర్భావ దినోత్సవానికి ఆటో యూనియన్, ముఠా వర్కర్స్, మున్సిపల్, మెడికల్, భవన నిర్మాణ కార్మికులు హాజరై జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాడే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ అన్నారు. బీజేపీ ప్రభుత్వం 44 లేబర్ కోడ్ లను 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ పోరాటాలు చేస్తుందన్నారు. ఏఐవైఎఫ్ సీనియర్ నాయకులు వై. సునీల్ మాట్లాడుతూ దేశంలోనే తొలి ట్రేడ్ యూనియన్ ఏఐటీయూసీ అన్నారు. యూనియన్ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ, ఏఐవైఎఫ్, ఇన్సాఫ్ నాయకులు శశి కుమార్, కె నారాయణ, వై సునీల్, షేక్ జమాలుల్లా, షేక్ ఇలియాజ్ (మున్నా) తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పదిలో వంద శాతం ఫలితాలే లక్ష్యం

**- డిసెంబర్ ఒకటి నుంచి యాక్షన్ ప్లాన్..ఇప్పటికే 85శాతం సిలబస్ పూర్తి**
**- పరువు దక్కించుకునే ప్రయత్నంలో జిల్లా విద్యాశాఖ**

తిరుపతి జిల్లా విద్యాశాఖ పది ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగం గా జిల్లా స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా పది ఫలితాలలో జిల్లా స్థాయి ర్యాంకు 19కి పడిపోయింది. దీంతో ఇటు రాష్ట్రా స్థాయి అధికారులు. జిల్లా కలెక్టర్ జిల్లా పేరు ప్రతిష్టలు దిగజారి పోవడంతో ప్రత్యేక దృష్టి సారించారు. గత ఏడాది కంటే పదవతరగతి ఫలితాలు మెరుగు పరిచి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించాలని ప్రత్యేక ప్రణాళికలు చేపట్టారు. ఇందులో భాగంగా 100 రోజుల యాక్షన్ ప్లాను అధికారులు రూపకల్పన చేశారు.

**మార్చి 16 నుంచి పది పరీక్షలు :** 2025-28 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేక దృష్టి సారించారు. వచ్చే ఏడాది మార్చి 16వ తేదీ నుంచి పది పరీక్షలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యా యులు అందుకు తగిన విధంగా అప్రమత్తం చేయాలని సూచించారు. ఇందులో భాగంగా, జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు నవంబర్ 1వ తారీకు లోపు పూర్తి సిలబస్ పూర్తి చేయాలని డీఈఓ ఆదేశించారు. అలాగే పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను గత మూడు నెలలుగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలుస్తోంది.

### జిల్లాలో పది ఫలితాల వివరాలు

| సంవత్సరం | హాజరైన విద్యార్థులు | ఉత్తీర్ణులు | ఉత్తీర్ణత శాతం | రాష్ట్ర స్థాయి ర్యాంకు |
|---|---|---|---|---|
| 2022-23 | 26,388 | 19,976 | 75.70 | 8వ స్థానం |
| 2023-24 | 28.625 | 24.151 | 90.71 | 10వ స్థానం |
| 2024-25 | 28,879 | 21,298 | 79.88 | 19వ స్థానం |

**100రోజుల యాక్షన్ ప్లాన్ :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదవతరగతి విద్యార్థుల కోసం డిసెంబర్ ఒకటవ తారీఖు నుంచి వందరోజుల యాక్షన్ ప్లాన్ను అమలు చేయనున్నట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపారు. ఇందులో ప్రధానంగా విద్యార్థులకు ఉదయం, సాయంత్రం స్పెషల్ క్లాసులు నిర్వహించాలని అయన ఆదేశించారు. ప్రతి విద్యార్థిని సంబంధిత ఉపాధ్యాయులు ఎడాప్ట్ చేసుకొని, వారి అభ్యసన స్థాయిని నిరంతరం పరిశీలించాలని ఆయన తెలిపారు. ఏదైనా సబ్జెక్టులో వెనకబడి ఉన్న విద్యార్థులకు ప్రత్యేక పాఠాలు, రివిజన్ సెషన్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఒక సబ్జెక్టు చొప్పున రివిజన్ చేయాలని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పర్యవేక్షణ - పాఠశాల సందర్శనలు:** మండల, జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు నిత్యం పాఠశాలలను సందర్శించి, బోధన విధానం, విద్యార్థుల అభ్యసన స్థాయిపై సూచనలు జారీ చేస్తున్నారు. పాఠశాలలో సిలబస్ పూర్తి చేయని ఉపాధ్యాయులు పక్కా ఈనెల 30వ తేదీలోపు సిలబస్ పూర్తి చేసి తీరాల్సి ఉంది. స్లో లర్నర్స్ కోసం ఇప్పటికే స్టడీ మెటీరియల్స్ ప్రతి పాఠశాలకు అందించారు.

**- తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**



## వందరోజుల యాక్షన్ ప్లాన్

**: కేవీఎన్ కుమార్, డీఈఓ, తిరుపతి**

డిసెంబర్ ఒకటవ తారీఖు నుంచి జిల్లాలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలులోకి రానుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయుటకు అన్ని చర్యలు తీసుకోనున్నాం. కాస్త చుదువులో వెనుకబడిన విద్యార్థులను సైతం ఈ యాక్షన్ ప్లాన్లో వారిని ఉత్తీర్ణత దిశగా ప్రిపరేషన్ చేయడం జరుగుతుంది. వచ్చే ఏడాది ఫలితాలు తిరుపతి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం.

# 1 నుంచి వరసిద్ధిని ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠ

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని గంగవరం, సాయి గార్డెన్ సిటీలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నూతనంగా ప్రతిష్ఠించనున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు నవంబర్ 1 నుండి నవంబర్ 3, 2025 వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. మూడు రోజుల పాటు జరిగే ఈ పుణ్యకార్యాలు వైదిక సంప్రదాయాల ప్రకారం యాగశాల కార్యక్రమాలు హోమాలు, అర్చనలు పూర్ణాహుతి వంటి ఘట్టాలతో నిర్వహించబడతాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రధానంగా నవంబర్ 3, 2025 (సోమవారం) ఉదయం 9:15 గంటల నుండి 10:15 గంటల మధ్య శ్రీ అభయ ఆంజనేయ స్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ శ్రీ కుమార్ స్వామి ఆధ్వర్యంలో వేద పండితుల ద్వారా జరగనుంది. ఇందులో భాగంగా నవంబర్ 1 (శనివారం)సాయంత్రం 5:00 గంటలకు గణపతి పూజ పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం కలశ ప్రతిష్ఠాపన నవంబర్ 2 (ఆదివారం): ఉదయం 7:30 గంటలకు నవగ్రహ పూజలు శ్రీరామ మూల మంత్ర హోమం ఆంజనేయ, సుబ్రహ్మణ్య హోమాలు వేదపారాయణం, నవంబర్ 3 (సోమవారం) ఉదయం 7:00 గంటల నుండి విగ్రహ ప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, గోపూజ, పూర్ణాహుతి దివ్య దర్శనం తీర్థప్రసాద వితరణ జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ చారిత్రక ప్రతిష్ఠా మహోత్సవంలో సాయి గార్డెన్ సిటీ నివాసితులు, సమీప ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి దివ్య ఆశీర్వాదాన్ని పొందాలని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుణశేఖరన్, లక్ష్మీ నారాయణ,మోహన్ రెడ్డి, దేవనాథ రెడ్డి, వెంకటేశు, శ్రీనివాసులు రెడ్డి, శ్రీకాంత్,దేవకుమార్, బైరాగి, తులసినాదంనాయుడు,రవిచంద్ర రెడ్డి, ఆనంద బాబు తదితరులు పాల్గొన్నారు.




# శివుని సేవలో ఎంపీ సీఎం రమేష్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని ఎంపీ సీఎం రమేష్ గురువారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆయనకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి గురుదక్షిణామూర్తి సన్నిధానంలో స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. వారివెంట టీడీపీ నాయకులు బీటెక్ రవి స్వామి అమ్మవా ర్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు, బిజెపి నాయకులు కోలా ఆనంద్ దంపతులు, పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పౌరహక్కుల దినోత్సవం

**యాదమరి మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజా సమస్యలు పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ పార్థసారథి తెలిపారు. గురువారం ఓటి వారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు ఆది ఆంధ్ర వాడ నందు నందు రెవెన్యూ ,పోలీసు, అభివృద్ధి, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు . ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ గ్రామాల్లో మౌలిక సమస్యలు, భూ సమస్యలు, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తూరు ఆది ఆంధ్ర వాడలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామ ప్రజలు తాసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. తమ భూములు ఆన్లైన్లో లేదని మాకు రైతు భరోసా రావడం లేదని, ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేయాలని, గృహ నిర్మాణ శాఖ ,రెవెన్యూ,,వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య, గ్రామానికి సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీడీవో వీరేంద్ర మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీలను, పారిశుధ్యం మెరుగుపరిచేందుకు అభివృద్ధి పనులు మంజూరు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉపాధి హామీ ఏపీవో సంధ్యారాణి మాట్లాడుతూ ఉపాధి పథకం కింద జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పిస్తామన్నారు మండల విద్యాశాఖ అధికారిని రుక్మిణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యనభ్యసిస్తేనే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓటి వారి పల్లి సర్పంచ్ పత్తిపాటి భగవతి రాజేంద్రనాయుడు, విద్యాశాఖ అధికారి రుక్మిణి, ఉపాధిహామీ అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి సంధ్యారాణి, వెలుగు సమైఖ్య ఏపిఎం ఈశ్వరమ్మ, వ్యవసాయ అధికారి దీప, 186 నడింపల్లి రెవిన్యూ అధికారి సురేష్,పంచాయితీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బందిఎస్సీ ఎస్టీ చిత్తూరు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ రాజశేఖర్, సంఘం నాయకులు మురుగేష్ ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు మురుగేష్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# మొంథా తుఫాన్ను సీఎం ఎదుర్కొన్న తీరు అద్భుతం

**- ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవం వల్లే ప్రాణ నష్టాన్ని నివారించగలిగాం**
**- చిత్తూరు పార్లమెంటు పరిధిలో ప్రజలకు బాసటగా నిలిచిన ప్రజాప్రతినిధులు, అధికారులకు అభినందనలు**
**- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ను వణికించిన మొంథా తుఫాన్ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో ఎదుర్కొన్న తీరు మహా అద్భుతమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో కొనియాడారు.మొంథా తుఫాన్ బలహీన పడడంతో రాష్ట్రానికి ముప్పు తప్పిందని ఆయన అన్నారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ముందస్తు చర్యలను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గురువారం ఓ ప్రకటనలో అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. మా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అపార అనుభవం, పాలనా దక్షత వల్లే మొంథా తుఫాన్ ప్రమాదం నుంచి ఆంధ్రప్రదేశ్ను కాపాడుకోగలిగామన్నారు. ఏపీ ప్రజల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకున్న చిత్తశుద్ధికి ఇదో తార్కాణమన్నారు.మొంథా తుఫాన్ బలహీన పడిన తర్వాత సీయం ఏరియల్ సర్వే నిర్వహించడం, తుఫాను వల్ల నష్టపోయిన ప్రజలను స్వయంగా పరామర్శించడంతోపాటు బాధితులకు ముఖ్యమంత్రి సహాయం అందించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపడం స్ఫూర్తిదాయకమన్నారు. తుఫాను వల్ల పునరావాస కేంద్రాలకు తరలివచ్చిన ప్రతి కుటుంబానికి రూ. 3,000 ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ చెప్పారాయన. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి, మత్స్యకార కుటుంబాలకు 25 నుంచి 50 కిలోల బియ్యంతో పాటు, పప్పు, నూనె, బంగాళాదుంపలు, చక్కెర వంటి నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారనీ.., ఆపదలో ఉన్న ఆప్తులకు ఆపన్న హస్తాన్ని అందించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మించిన సియంను తాను చూడలేదన్నారు.అదేవిధంగా తుఫాను కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయనున్నట్లు సీఎం ప్రకటించారని తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..,దాదాపు 87 వేల హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అంచనాలను అధికారుల ద్వారా తక్షణం సమాచారాన్ని సేకరించడం సీఎం పాలనా దక్షతకు నిదర్శనమని కొనియాడారు. తుఫాను తీరం దాటిన తర్వాత కూడా అప్రమత్తంగా ఉండాలని, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించడం కర్తవ్య నిర్వహణలో ఆయనకున్న చిత్తశుద్ధిని, సమయస్ఫూర్తిని తెలియజేసిందన్నారు. మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటు పరిధిలో అప్రమత్తతో వ్యవహరించి, ప్రజలకు బాసటగా నిలిచిన ఎమ్మెల్యేలు, అధికారులను ఎంపీ ఈ సందర్భంగా అభినందించారు.



## నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

### – నగర కమిషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఇంజనీరింగ్ పనులను తనిఖీ చేశారు. సంతపేటలో కాణిపాకం రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులు తనిఖీ చేశారు. బటర్ ఫ్లై లైట్లు ఏర్పాటును పరిశీలించి.. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సంతపేటలో కాలువ పనులను పరిశీలించారు. కాలువ నిర్మాణానికి వీలుగా ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం గాంధీ రోడ్డు రోడ్డు విస్తరణ పనులను తనిఖీ చేశారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఫుట్ పాత్, సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. నగరంలో ప్రస్తుతం జరుగుతున్న ఇంజనీరింగ్ పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొని పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలన్నారు. కమిషనర్ వెంట ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, వార్డు కార్యదర్శులు ఉన్నారు.

## శ్రీ కపిలేశ్వరాలయంలో ఘనంగా ఛండీ హెూమం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఛండీ హెూమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో విశేషపూజ, హెూమ మహెూత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈనెల 30 నుండి నవంబరు 07వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు శ్రీ కామాక్షి అమ్మ వారి హెూమం (చండీయాగం) వైభవంగా జరుగనుంది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12.00





గంటల వరకు పూజ, హెూమం, చండీహెూమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం 6.00 నుండి రాత్రి 8.00 గంటల వరకు హెూమం, చండీపారాయణం, సహస్రనామార్చన, విశేష దీపారాధన చేపట్టనున్నారు. కాగా, గృహస్తులు రూ.500 చెల్లించి టికెట్ కొనుగోలు చేసి ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈఓ నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### మత్స్యకార కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ

**తడ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బీవీ పాలెం లో మత్స్యకార కుటుంబాలకు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గురువారం నిత్యావసర వస్తువులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను వంటి విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని ఆస్తి ప్రాణ నష్టం చోటు చేసుకోకుండా ముందు చూపుతో వ్యవహరించే ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు అని అదే విధంగా ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ ప్రాంత సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్ డైరెక్టర్లు బొమ్మన ఫలణి, సెల్వం, బొమ్మన ఏకాంబరం, టికె శ్రీనివాసులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత పటేల్ ను ఆదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి, మేజర్ న్యూస్:** మాజీ ప్రధానమంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. స్వాతంత్ర పోరాటంలోనే కాకుండా స్వాతంత్ర అనంతరం దేశంలో సంస్థానాల విలీనంలో సర్దార్ వల్లబాయ్ పటేల్ ఎంతో కీలకంగా వ్యవహరించారని ఆయన గుర్తు చేశారు. మాజీ ప్రధానమంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నగరంలోని మహాత్మ జ్యోతిరావ్ పూలే విగ్రహం నుంచి కచ్చపి ఆడిటోరియం వరకు యూనిటీ మార్చ్ ను మై భారత్ చిత్తూరు, తిరుపతి జిల్లా శాఖలు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉక్కు మనిషిగా పేరుపొందిన వల్లబాయ్ పటేల్ దేశ సమైక్యత కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తని చెప్పారు. స్వాతంత్ర అనంతరం దేశంలో కలిసేందుకు కొన్ని సంస్థానాధీశులు ముఖ్యంగా జూనాఘడ్, హైదరాబాద్ లు అంగీకరించ లేదని ఆయన తెలిపారు. అయితే వల్లబాయ్ పటేల్ కేంద్ర హెూం శాఖ మంత్రిగా హైదరాబాద్, జూనాఘడ్ సంస్థానాలపై సైనిక చర్యతో దేశంలో విలీనం చేశారని ఆయన చెప్పారు. యువత తమ లక్ష్య సాధనకు ఎంత పట్టుదలతో కృషి చేస్తారో అదే రీతిలో దేశం కోసం పని చేయాల్సిన అవరం ఉందని ఆయన తెలిపారు. దేశ ఐక్యత, రక్షణ కోసం వల్లబాయ్ పటేల్ తరహాలో ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆపరేషన్ సింధూర్ నిర్వహించి ప్రపంచ దేశాల మన్నలను పొందారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడని, యువత భవిష్యత్ కోసం ఆలోచన చేసే నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ నరసింగరావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టిటిడి బోర్డ్ సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, కోలా ఆనంద్, దయాకర్ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం బోర్డ్ ఛైర్మన్ రమేష్ నాయుడు, వర ప్రసాద్, పొనగుంట భాస్కర్, గాలి పుష్పలత తదితరలు పాల్గొన్నారు.




## యువత విలువలను ఆచరించాలి : వీసీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యువత పారదర్శకత, బాధ్యత, నిజాయితీ వంటి విలువలను ఆచరించాలని ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య నర్సింగరావు అన్నారు. ద న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ సెనేట్ హాల్లో గురువారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశాభివృద్ధికి యువత మూల స్తంభమని అభిప్రాయపడ్డారు. యువత విలువలను ఆచరించడం ద్వారా సమాజంలో విలువలు పెంపొందుతాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతి నాయుడు మాట్లాడుతూ ప్రతి పౌరుడు విధిగా విలువలను ఆచరించడం ద్వారా విలువలతో కూడిన సమాజం ఏర్పడుతుందని చెప్పారు. చదువుతో పాటు విలువలను నేర్చుకోవాలనీ ఆచరించాలని కోరారు. ద న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ చీఫ్ బిజినెస్ మేనేజర్ పీఎస్ లతా మాట్లాడుతూ తమ సంస్థ విలువలు, నిజాయితీ, పారదర్శకతతో కూడిన బీమా సేవలకు కట్టుబడి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కల్చరల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, డిప్యూటీ మేనేజర్ సాయి గురుగోవింద్, అసిస్టెంట్ మేనేజర్లు నంద స్వరూపరెడ్డి, సృజన, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## రామాపురంలో స్పెషల్ ఆధార్ క్యాంప్ పరిశీలన

**తడ మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రామాపురంలో ఉన్న జడ్పీ హైస్కూల్ నందు గురువారం స్పెషల్ ఆధార్ క్యాంపును ఎంపీడీవో శీనా నాయక్ పరిశీలించారు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఆధార్ అప్డేట్ చేయించాలని సూచనలు ఇచ్చారు అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించారు నాణ్యమైన భోజనం పిల్లలకి అందించాలని ఎలాంటి అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొనడం జరుగుతుందని మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాహకులకు సూచించారు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాల్లో కూడా శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఎంపిడిఓతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు మరియు మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు వున్నారు.



## సీఎం చంద్రబాబు నాయుడుకి దేవాంగ సంఘం కృతజ్ఞతలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నేత పులి రామచంద్రయ్య అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా ప్రభుత్వం తరపున మీరు అందించినటువంటి సేవలు ఎంతో అమోఘం ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా మీరు తీసుకున్న ముందు జాగ్రత్తలు ఎంతో అభినందించవలసినటువంటి విషయం, మీరు తుఫాను బాధితులకు ప్రకటించిన 25 కేజీలు బియ్యం మూడు వేల రూపాయలు నగదు, నిత్యవసర వస్తువులు తక్షణం అందిస్తున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు, ఈ మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణం అందిస్తున్నటువంటి సహాయంతో పాటు మా చేనేత కార్మికులు మగ్గం గుంటల్లోకి నీళ్ల వచ్చి, పడుగులు చేసుకునే పందిర్లు గాలికి విరిగిపడిపోయి, చేనేత వృత్తిని లిఈమొంథా తుఫానులి అతలాకుతలం చేసింది, తుఫాను బాధిత ప్రాంతాల్లో నివసిస్తున్న అటువంటి చేనేత కార్మికులు అందరూ కూడా చేనేత వృత్తి చేసుకోవడానికి వీలుకాక, అన్ని చేనేత కుటుంబాలు మొంథా తుఫాను వల్ల ఉపాధి కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్నాయి, ఇలాంటి సమయంలో మీరు చేనేత దినోత్సవం రోజు ప్రకటించినటువంటి నేతన్న భరోసా 25 వేలు రూపాయలులి తక్షణం అందజేసి చేనేత కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అభినందనలు తెలిపారు.

## వకృత్వపు పోటీలలో కానిస్టేబుల్ హరీష్‌కు మొదటి స్థానం



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** అమరవీరుల వారోత్స వాల్లో భాగంగా పోలీసులకు జరిగిన వ్యాసరచన, వకృత్వపు పోటీల్లో కానిస్టేబుల్ నుంచి సి.ఐ స్థాయి వరకు జరిగిన వకృత్వపు పోటీల్లో కాణిపాకం కానిస్టేబుల్ హరీష్ మొదటి స్థానాన్ని సాధించారు. గత సంవత్సరం కూడా హరీష్ మొదటి స్థానం సాధించడం గమనార్హం. గడిచిన 9 సంవత్సరాలలో హరీష్ ఇప్పటి వరకు 4 సార్లు మొదటి స్థానం, 3 సార్లు రెండవ స్థానం, ఒకసారి మూడవ స్థానం మొత్తం 8 సార్లు విజేతగా నిలిచారు.

## శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని దళిత కాలనీవాసులు స్థానిక పెద్దపంజాణి తహసిల్దార్ హనుమంతుకు విన్న వించుకున్నారు. గురువారం పెద్దపంజాణి నిదళితవాడలో పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కుల,మత బేధాలు తగవని ప్రజలందరూ సమానమన్నారు. తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు ప్రోత్సహించాలని తద్వారా సమాజంలో వ్యత్యాసాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పన మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో అవగాహన అవసరమన్నారు. ఎస్ఐ మారప్ప మాట్లాడుతూ సమాజంలో వర్ణ వివక్ష,అంటరానితనం నేరమని ఈ విధమైన చర్యలు పాల్పడితే వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం నీరజ, గ్రామ రెవెన్యూ కార్యదర్శి సుజాత, పంచాయతీ కార్యదర్శి లత, సర్వేర్ వెంకటేష్,వైద్యశాఖ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపి బ్రౌన్ జయంతి నిర్వహణ పట్ల హర్షం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** తెలుగు సూర్యుడు సిపి బ్రౌన్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు ఇవ్వడం పట్ల తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు పుష్ప హర్షం ప్రకటించారు. విదేశీయుడు అయినప్పటికీ తన జీతాన్ని, జీవితాన్ని తెలుగు భాషా సేవకే వెచ్చించిన సిపి బ్రౌన్ గురించి నేటి తరానికి తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తెలుగు ప్రాధికార సంస్థను ఏర్పాటు చేసి తెలుగు భాషా రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

## కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం : ఎంపీపీ

**ఓజిలి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిందని ఓజిలి ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి అన్నారు.కూటమి మెడలు వంచైనా ప్రైవేటీకరణను అడ్డుకుంటాం అనిఅన్నారు. గురువారం మండలంలోని బట్ల కనుపూరు గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనగా ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి , వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు సీఎం చంద్రబాబు అప్పనంగా కట్టబెట్టడాని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రైవేట్ కు అప్పగిస్తున్నామంటూ వాటిని మంత్రులు, ఎమ్మెల్యేలు జోరుగా విక్రయిస్తున్నారని మండిపడ్డారు.14 ఏళ్ళు సీఎంగా పనిచేసిన అని చెప్పుకునే చంద్రబాబురాష్ట్రానికి ఇప్పటివరకు ఒక్క మెడికల్ కళాశాలను తీసుకురాలేక పోయారని విమర్శించారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు,జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటసుబ్బరాజు, ఆజ్మతుల్లా, పిండుకూరు మధుసూదన్ రెడ్డి, గడ్డం నాగిరెడ్డి,ముస్లిం మైనార్టీ మాజీ మండల అధ్యక్షులు అజమతుల్లా, సర్పంచ్ సురేష్ రెడ్డి, తరంగి ప్రసాద్ నాయుడు, సుబ్బానాయుడు, యనమల గురవయ్య, మురళి, వైకాపా నాయకులు కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్



**తడ, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తడ మండలంలోని అన్ని పంచాయతీలలో గురువారం ఎంపీడీవో శేఖర్ నాయక్ పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మండలంలోని ఆయా పంచాయతీల సెక్రటరీల ఆధ్వర్యంలో క్లోరినేషన్ పిచికారి చేయించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలో భాగంగా క్లోరినేషన్ బ్లీచింగ్ అన్ని గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని సచివాలయల సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లాగుంట చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ



కార్వేటినగరం మేజర్‌న్యూస్: మండలంలోని కొల్లాగుంట చెక్ పోస్ట్ వద్ద గురువారం రాత్రి ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్, వారి సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. రికార్డు లేని వాహనాలు నడుపుతున్న వారికి అపరాధ రుసు వసూలు చేశారు. అనంతరం కార్వేటినగరం గాండ్ల మిట్ట కూడలి వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గోవిందస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు రాష్ట్ర స్థాయి కాదు.. ప్రపంచ స్థాయి నాయకుడు

**-అలాంటి వ్యక్తిని విమర్శించే అర్హత నీకు లేదు**
**-వడిత్య శంకర్ నాయక్‌కు బంజారాల హెచ్చరిక**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు ఒక రాష్ట్రానికి చెందిన నాయకుడు కాదని,ప్రపంచ స్థాయి నాయకుడని, అలాంటి గొప్ప వ్యక్తిని విమర్శించే స్థాయి,అర్హత మాజీ ఎస్టీ కమిషన్ మెంబర్ వడిత్య శంకర్ నాయక్ కు లేదని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వెంకట్రమణ నాయక్ హెచ్చరించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో మూడు సార్లు ప్రస్తుతం నాలుగోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి నారా చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడేటప్పుడు నీ స్థాయి ఏంటో గుర్తుంచుకుని, ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్య మంత్రిని కులం మార్చుకో,పేరు మార్చుకో అని చెప్పే స్థాయికి నువ్వు ఎదిగావా అని ప్రశ్నించారు.గత వైసిపి పాలనలో ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్గా పదవిని అనుభవిస్తూ నువ్వు చేసిన నీచ బూతు భాగోతాలు రాష్ట్రమంతా చూసిందన్నారు.ఒక పేద గిరిజన కుటుంబంలో పుట్టిన నువ్వు విద్యార్థి నాయకుడిగా ఉంటూ అంచలంచలుగా ఎదుగుతూ కార్పొరేట్ పాఠశాలలు,కళాశాలల యాజమాన్యాన్ని బెదిరించి మామూళ్లకు అలవాటు పడి ఒక బిక్షగాడుగా మారిన విషయం మరచిపోవద్దన్నారు. సీఎం చంద్రబాబు, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇద్దరూ విదేశాలకు వెళ్లి రాత్రి పగలు కష్టపడి మన రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొస్తుంటే..నీలాంటి స్థాయి లేని వ్యక్తులు అంతటి గొప్ప వ్యక్తులను విమర్శించడం నీచమన్నారు. మరోవైపు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఉన్నటువంటి బాణావత్ మునీంద్ర నాయక్ ప్రెస్‌మీట్ పెట్టి ముఖ్యమంత్రిని అవమానకరంగా మాట్లాడిన వడిత్య శంకర్ నాయక్ పక్కనే కూర్చున్నందుకు తక్షణం అతనిని ఆ పదవి నుంచి తప్పించాలని యావత్ గిరిజనుల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ నాయక్, కోశాధికారి ఎం.సుధాకర్ నాయక్,నక్కల సుమన్, నక్కల రాజ్ కుమార్, ఎం.హనుమంతు నాయక్,మురగ నాయక్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవు



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నిషేధిత సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు విక్రయించరాదని, వినియోగించరాదని నగర పాలక ఆరోగ్య అధికారి డా.లోకేష్ హెచ్చరించారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు.. గురువారం నగరపాలక పరిధిలో పలు దుకాణాల్లో సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు, వినియోగంపై ప్రజారోగ్య విభాగం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాల ముందు ఇచ్చట ప్లాస్టిక్ కవర్లు విక్రయించబడవు అని బోర్డులను ఏర్పాటు చేయించారు. ఎంహెచ్వో ఆధ్వర్యంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శుల బృందం నగరంలోని పొన్నియమ్మగుడి వీధి, చర్చివీధి, సుంధరయ్యర్ వీధి, రాములుగుడి వీధి, బజారు వీధి తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంహెచ్వో మాట్లాడుతూ... ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం పర్యావరణానికి హాని కలిగించే సింగల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించినట్లు చెప్పారు. నిబంధన ప్రకారం వీటిని ఉపయోగించ రాదన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ ఇన్విరాన్మెంటల్ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## అన్ని పంచాయతీల్లో గ్రామ సమన్వయ కమిటీ సమావేశాలు తప్పనిసరి

**– ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని విస్తృతంగా తెదేపా పంచాయతీ సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. గురువారం నూలకుంట, నధుమూరు, కొత్తపల్లి, పంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇందులో భాగంగా కంగుంది క్లస్టర్‌లో జరిగిన సమావేశాలను ఏపిఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్, వెండుగంపల్లి క్లస్టర్ లో జరిగిన సమావేశాలను మండల పార్టీ అధ్యక్షులు రాజ్ గోపాల్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్, రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతినెల అన్ని పంచాయతీలలో గ్రామ సమన్వయ కమిటీ సమావేశాలు తప్పనిసరి జరగాలని, నాయకులు, ప్రజలకు అందుబాటులో వుండాలని, ఎక్కడికక్కడ వచ్చే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో.. ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్, టిటిడి సభ్యులు శాంతారాం, కడా సభ్యుడు రామచంద్ర, హైదర్ వలి, శీనివాసులు, సర్పంచ్ క్రిష్ణయ్య, సంతోష్, రమేష్, వెడి, గాయత్రి, వసంతమ్మ,సుబ్బు,వెంకటేష్, నాగరాజ్, బాదు షా, బాలక్రిషణ, విజయకుమార్, కదిరప్ప, మణి, మురుగేశ్, బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని జెడ్పి సీఈవో రవికుమార్ నాయుడు గురువారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మంజూరైన గృహాలను వెంటనే పూజ చేయాలి అన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించి రైతులకు వర్మి కంపోస్ట్ తయారు చేసి రైతులకు అందించాలన్నారు. ప్రతి నెల 15 రోజులకు ఒకసారి త్రాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని సూచించారు. జిల్లా పరిషత్ నిధుల, పిఎంజిఎస్ఐ కింద వచ్చిన నిధులను త్వరగా పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కార్యదర్శులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ఐటిఐలో నూతనంగా సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో విద్యావతి, మధుసూదన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్ని వసతులు కల్పించాలి

**– తలకోన దేవస్థాన పాలకమండలి సమావేశం**



**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థాన భక్తులకు అన్ని వసతులు కల్పించాలని ఆలయ పాలకమండలి కమిటీ ఛైర్మన్ సోమనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం తలకోనలో ఆలయ పాలకమండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలకోనకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. అన్ని రకాల వసతులు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. 100 శాతం ప్లాస్టిక్ నిర్మూలన ధ్యేయంగా కృషి చేద్దామని తెలిపారు. దేవస్థాన పాత గదులను అధునాతన సౌకర్యాలతో పునః నిర్మాణం చేయాలని, అలాగే దేవస్థానం తరుపున లడ్డు ప్రసాదం తయారుచేసి అమ్ముటకు సమావేశంలో చర్చించామన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు తయారు చేశారు. ఈ పాలకమండలి సమావేశంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి రవీంద్ర రాజు, ఆలయ అర్చకులు ప్రసాద్ స్వామి, ప్రసన్న కుమార్, పాలక మండలి సభ్యులు రాజన్న, సిరివేలు రమేష్, శశికళ, రాజేశ్వరి, ఇందిరా, చెంగమ్మ, శోభా, చలపతి, ఈశ్వరయ్య, ఎక్స్ అఫిషియో సత్యప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠానికి దర్శించుకున్న ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిటికల్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ గురువారం కుటుంబ సమేతంగా రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు కట్ట సమీపంలోని శ్రీ శక్తి పీఠాన్ని దర్శించుకున్నారు. లోక కళ్యాణార్థం అమ్మవారికి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ వ్యవస్థాప జగద్గురువులు కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి శ్రీ శక్తి పీఠం పీఠాధిస్వరి రమ్యానంద భారతి స్వామివారిని కలసి వారి దివ్య ఆశీస్సులను పొందారు.

## జగపతిరామయ్యకు అటానమిస్ట్ అవార్డు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ లోని ఎస్వీ పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్యకు అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. మధ్యప్రదేశ్ జబల్పూర్ లో 39వ జాతీయ అనాటమీ సదస్సు రెండు రోజులు పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరానికి గాను డాక్టర్ వి‌ఆర్ బాంబకర్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అటానమిస్ట్ అవార్డు అసోసియేట్ డీన్ డాక్టర్ పి.జగపతిరామయ్య నానాజా దేశ్ ముఖ్ వెటర్నరీ సైన్సు వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా అటానమిస్ట్ అవార్డును అందుకున్నారు. అలాగే మొదటి ఇండియన్ జనరల్ ఆఫ్ వెటర్నరీ అనాటమీ జనరల్ కు ప్రధాన సంపాదికుడుగా ఎంపికయ్యారు. ఈయన ఈ పదవిలో మూడు సంవత్సరాల పాటు కొనసాగునున్నారు. ఈ మేరకు గురువారం కళాశాల యాజమాన్యం, బోధన, బోధనేతరి సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## సైనిక్ స్కూళ్లలో ప్రవేశ పరీక్షకు గడువు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 2026-27 విద్యా సంవత్సరానికి సైనిక్ స్కూళ్లలో 6వ, 9వ తరగతుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష దరఖాస్తుల సమర్పణ గడువును నవంబర్ 9వ తేదీవరకు పొడిగించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రం అధినేత డాక్టర్ యన్. విశ్వనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్ష జనవరి 18వ తేదీన జరుగుతుందన్నారు. అర్హతలు, పరీక్షా గురించి పూర్తి వివరాలను తెలుసుకోవడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు వరదరాజనగర్ లోని విశ్వం కోచింగ్ సెంటర్ నందు 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు

– మానవత్వం చాటుకున్న పోలీసు సిబ్బంది



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** రొంపిచెర్లలో యాచక వృత్తిలో ఉన్న అనాథ మహిళ శవాన్ని రొంపిచెర్ల పోలీసు సిబ్బంది రవి, గంగరాజు అంత్యక్రియలు చేశారు. పోలీసు వృత్తిలో ఉంటూ అనాథ శవానికి అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. యాచక వృత్తిలో ఉండి ఓ మహిళ బస్టాండ్ లో తల దాచుకుంటూ ఉండేది. అయితే ఉదయం 8 గంటల సమయంలో బస్టాండ్ ఆవరణంలో ఆమె మృతి చెందింది. దీంతో శవాన్ని ఎవరు పట్టించుకోలేదు. సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసు సిబ్బంది రవి, గంగరాజు లు కొందరి సహాయం తీసుకొని సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో పలువురు పోలీసులు రవి, గంగరాజు ను అభినందించారు.

## దేవస్థానం చైర్మన్‌కు ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ట్రస్ట్ బోర్డు చైర్మన్ పొట్టి సాయి ప్రసాద్‌కు శ్రీకాళహస్తి పట్టణం టెక్స్‌టైల్స్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ సభ్యులు ఆత్మీయ పూర్వకంగా ఘనంగా సన్మానించి కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్టె సాయిప్రసాద్ మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని సభ్యులందరు మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం టెక్స్టైల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## రాళ్ళబూదుగురు పంచాయతీలో పర్యటించి రెస్కో ఎండి



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** గురువారం రాళ్ళబూదుగురు గ్రామపంచాయతీ నందు రెస్కో ఎండి సోమశేఖర్ పర్యటించారు. వీరితో పాటు రెస్కో డైరెక్టర్ బసవరాజు ఏఈ మునిరత్నం రెవిన్యూ గురుస్వామి లైన్మెన్ వెంకటేష్ గ్రామాన్ని సందర్శించి వీధి దీపాలు ఏర్పాటు కొరకు గ్రామం లో పరిశీలించారు. విద్యుత్ శాఖ పనితీరు, బిల్లుల వసూలు గురించి ప్రజల వద్ద అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు విద్యుత్ శాఖ తరపున ఏవైనా సమస్యలుంటే రెస్కో డైరెక్టర్ కు గాని మా సిబ్బంది తెలియజేయాలని,వారి పరిధిలో లేని సమస్యలను నాకు తెలియ పరిచితే ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని సాధ్యమైనంత త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని గ్రామ పర్యటనలో ప్రజలకు తెలియజేశారు.

## రైతులకు సకాలంలో యూరియా అందుతుంది



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో ఉన్న రైతులందరికి కూటమి ప్రభుత్వం సకాలంలో యూరియా అందచేస్తుందని నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు.మండలంలోని చిల్లకూరు గోడౌన్ నందు చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కేవి నాయుడు ఆధ్వర్యంలో యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్డు తీసుకున్న ప్రతి రైతుకు యూరియాను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా.నెలవల విజయ్ శ్రీ,ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాలు మేరకు రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.యూరియా పట్ల రైతులు దిగులు పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు,ఏ.ఎం. సి డైరెక్టర్ బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి,పెళ్లకూరు గోపాల్ కృష్ణ,కూటమి నాయకులు మీరం పెంచలయ్య, కొగిలి వాసు, ప్రభు, మీరం రత్నయ్య,సాయి మరియు అధికారులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాల కిత్రం హత్యకు కుట్ర కేసులో నిందితుడి అరెస్ట్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఐదు సంవత్సరాలుగా పోలీసులను తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని కుప్పం అర్బన్ పోలీసులు అరెస్టు చేశారు. 2020లో కుప్పం పట్టణంలో వైసీపీ కీలక నాయకుడిని హత్య చేయడానికి కుట్ర పన్నిన కేసులో ప్రధాన నిందితుల్లో ఒకడైన సి.ఎం రమేష్ (49), తండ్రి మునెప్ప, కోటగడ్డ గ్రామం, శాంతిపురం మండలం, చిత్తూరు జిల్లా, గురువారం ఉదయం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ౦ 2020లో వైసీపీ అంతర్గత విభేదాల నేపథ్యంలో పార్టీ నాయకుడు ఎ.ఎస్.విద్యాసాగర్‌ను హత్య చేయాలని రత్న, రమేష్, క్రిష్ణమూర్తి ముగ్గురు కలిసి కుట్ర పన్నారు. వీరు ముగ్గురు ఎ.ఎస్.విద్యాసాగర్‌ను చంపడానికి పీలేరుకు చెందిన గణేష్ అనునతనికి సుపారీ ఇచ్చినారు. వీరిలో రత్న, క్రిష్ణమూర్తి, గణేష్ ముగ్గురిని 2020 వ సంవత్సరంలో పోలీసులు పట్టుకుని జైలుకు పంపగా, రమేష్ పోలీసులకు కంటపడకుండా పారిపోయినాడు. అప్పటి నుండి రమేష్ ఆచూకీ కనుగొనడానికి పోలీసులు నిఘా వేశారు.తాజాగా విశ్వసనీయ సమాచారం మేరకు కుప్పం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పీ. శంకరయ్య నేతృత్వంలోని బృందం, ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి రమేష్‌ను అతని స్వగ్రామం కోటగడ్డ వద్ద అరెస్ట్ చేయయడమైనది. ఐదు సంవత్సరాలుగా పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకోవడంలో చూపిన కృషిని గుర్తిస్తూ, కుప్పం సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వారు ఇన్స్పెక్టర్ శంకరయ్య మరియు ఆయన బృందాన్ని అభినందించారు.

## ఏపీ ఎస్ఈబి నూతన కార్యవర్గం ఏర్పాటు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక ఈనెల 24వ తేదీ నిర్వహించడం జరిగింది. నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గాన్ని నివేదికను రాష్ట్ర కమిటీకి పంపారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆమోదించింది. ఏపీ ఎస్సీఈసిఎల్ నూతనంగా చిత్తూరు సర్కిల్ ఆఫీస్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో దానికి అనుసంధానంగా ఏపీ ఎస్ ఇ బి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫర్ అసోసియేషన్ చిత్తూరులో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎన్నుకున్నారు. ఈ నెల 24 వ తేదీన చిత్తూరు నగరంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని రాష్ట్ర కమిటీకి ఆమోద కోసం పంపారు. ఈ నేపథ్యంలో ఈనెల 29వ తేదీన రాష్ట్ర కమిటీ ఆమోదం తో నూతన కమిటీని ప్రకటించారు. రీజినల్ అధ్యక్షులుగా కె. సాంబశివుడు, రీజనల్ కార్యదర్శిగా ఆర్. తనిక వేలు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం రఘునంద నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శిగా బీ శివకుమార్, రీజినల్ ట్రెజరర్‌గా బి హేమ సుందర్, రీజనల్ ఉపాధ్యక్షులుగా కే సిద్దయ్య, డి రవి, వి. దామోదరం, ఎస్. రవీంద్రరావు, రీజినల్ జాయింట్ కార్యదర్శిలుగా ఎస్ శివకుమార్ ఎం వెంకటేశులు, రీజినల్ సహాయ కార్యదర్శులుగా బి. దామోదరం, ఎం సహదేవా నాయక్, మహిళ రెస్పెక్టివ్‌గా వైపి స్వప్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మీడియాతో మాట్లాడుతూ తమకు అవకాశం కల్పించిన రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజాక్షేత్రంలో చతికిలబడ్డ కూటమి ప్రభుత్వం



**ఓజిలి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో చతికిల బడిందని ప్రభుత్వ రంగంలో ఉన్న మెడికల్ అండ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ మొత్తాన్ని చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రయివేటుకు అప్పగించే ప్రయత్నం అత్యంత దుర్మార్గమని విద్య, వైద్యం అన్ని రంగంలో కూటమి ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి అన్నారు. ఓజిలి మండలం కొండవల్లిపాడు పంచాయతీ పరిధిలోని ఆచార్ల పార్లపల్లి గ్రామంలో సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనగా ఎంపీపీ గద్దం అరుణారెడ్డి, మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రజలనుంచి కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి,ఎంపీపీ గద్దం అరుణారెడ్డి,జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటసుబ్బరాజు, సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు,కాకాన్ రవి, జమళ్ళ రవి యాదవ్, ఆజ్మతుల్లా, పిండుకూరు మధుసూదన్ రెడ్డి, ఉగ్గుమూడి సంతోష్ రెడ్డి, చిట్టేటి తిరుపాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ




**పలమనేరు మేజర్‌న్యూస్:** సుప్రీం కోర్టు,హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం పలమనేరులోని ప్రభుత్వ ఆసుపత్రిని జూనియర్ సివిల్ న్యాయమూర్తి లిఖిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడికి వస్తున్న రోగులకు సరైన వైద్యం అందిస్తున్నారా అని డాక్టర్స్ ని అడిగి తెలుసుకున్నారు. అలాగే పరిశుభ్రతను పాటించాలని డాక్టర్లకు అక్కడ ఉన్న సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అక్కడ అందిస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. ఇక్కడకు వచ్చు పేద, వయోవృద్ధులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు, సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్. భాస్కర్, సీనియర్ న్యాయవాది అరిపుల్లాఖాన్, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది. కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ సంతకమే మీ పిల్లల భవిష్యత్తు

– కోటి సంతకాలతో ప్రజల్లో చైతన్యం–మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తెచ్చిందని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే వైకాపా అడ్డుకుంటుందని పేదలకు మంచి జరగాలని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రతి పనిని నీరుగారుస్తూ కూటమి నేతలు రాక్షసానందం పొందుతున్నారని వైద్య విద్యను పేదలకు దూరం చేస్తే ప్రజలు సహించరని కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం ఓజిలి వైకాపా కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనగా సంజీవయ్య రచ్చబండ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణను వైకాపా వ్యతిరేకిస్తూ వస్తుంది. సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తున్నారన్నారు. మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓజిలి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి, రెడ్డిఎంపీపీ గద్దం అరుణారెడ్డి, మహిళా పార్టీ అధ్యక్షురాలు పిండుకూరు మౌనికరెడ్డి, జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటసుబ్బరాజు, సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు, ఏకశిరి గోపాలయ్య, మాజీ సర్పంచ్ ఆరని దిలీప్ కుమార్ రెడ్డి, నాయకులు కొండూరు దామోదర్ రాజు, సురేందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, కాకాన్ రవి, జమళ్ళ రవి యాదవ్, ఆజ్మతుల్లా, పిండుకూరు మధుసూదన్ రెడ్డి, ఉగ్గుమూడి సంతోష్‌రెడ్డి, గోపాలయ, చిట్టేటి తిరుపాలయ్య, దాసరిసాయి, మహేష్, శంకరయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం చిట్టతూరు పంచాయతీ గణపతి గిరిజన కాలనీలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 66 వవారం డొక్కా సీతమ్మ అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధంశీను, కల్లిపూడి వెంకటేష్, ప్రదీప్ కుమార్, తేజ, మనీ, దినేష్, గోపి పాల్గొన్నారు.





# తిరుమలలో వైభవంగా పుష్పాల ఊరేగింపు





**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో కారీక్తమాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే పుష్పయాగానికి అవసరమైన పుష్పాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు టీటీడీ అధికారులు. తిరుమలలోని కల్యాణవేదిక వద్ద గల ఉద్యానవన విభాగంలో ముందుగా పుష్పాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఉద్యానవన సిబ్బంది, శ్రీవారి సేవకులు కలిసి పుష్పాలను ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వరకు తీసుకువచ్చారు. ఊరేగింపు అనంతరం టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఏవైనా తెలియక దోషాలు జరిగి ఉంటే ఆ దోష నివారణకు బ్రహ్మోత్సవాల తర్వాత వచ్చే కార్తీక మాసంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం రోజున పుష్పయాగం నిర్వహించ డం ఆనవాయితీగా వస్తోందన్నారు. లోక కల్యాణార్థం 15వ శతాబ్దం నుంచి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత నిలిచిపోయిన ఈ మహోత్సవాన్ని 1980 నుండి టీటీడీ పునరుద్ధరించి నిర్వహిస్తున్నదన్నారు. శ్రీవారి ఆలయంలో గురువారం ఉదయం 9 నుండి 11 గంటల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి వేడుకగా స్నపన తిరుమంజనం జరిగిందని చెప్పారు. మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శోభాయమానంగా పుష్పయాగం జరుగుతుందన్నారు. ఇందుకోసం 16 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను వినియోగిస్తామని చెప్పారు. తమిళనాడు నుంచి ఐదు టన్నులు, కర్ణాటక నుంచి రెండు టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుండి రెండు టన్నులు కలిపి మొత్తం 9 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారని వెల్లడించారు.

# తవ్వారు.. వదిలేసారు..

**కోట పట్టణంలో ప్రమాదం పొంచివున్నా స్పందించని ఆర్ అండ్ బి అధికారులు**

**చల్లకాలువ వద్ద కేబుల్ కోసం తవ్విన గుంతలపై అందోళన**





**కోట, మేజర్ న్యూస్** పట్టణంలోని చల్లకాలువ వద్ద అండర్ కేబుల్ కోసం తవ్విన భారీ గుంతలు కారణంగా ప్రమాదాలు సంభవిస్తున్నా సంబంధిత అధికారుల్లో స్పందన కరువైంది. ఇటీవల ఓ నెట్వర్క్ నిర్వహకులు అండర్ కేబుల్ కోసం కోట క్రాస్ రోడ్డు నుంచి పెట్రోల్ బంకు వరకు భారీ గుంతలను తవ్వి కేబుల్ అమర్చుకున్నారు. అయితే గుంతలను పూడ్చడంలో నిర్లక్ష్యం వ్యవహరించారు. దీంతో రోడ్డు మార్జిన్ దిగుతున్న భారీ వాహనాలు అందులో కూరుకుపోతున్నాయి. ఆ మార్గంలో నిత్యం పాఠశాలకు వెళ్లే వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు బాధ్యత ఎవరు తీసుకుంటారని అధికారుల తీరును ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు చొరవచూపి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## సోషల్ మీడియా, సైబర్ నేరాలపై

# విద్యార్థులకు అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఉన్నత విద్య చదివే విద్యార్థులకు సోషల్ మీడియా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏఎస్పి రవి మనోహరచారి తెలిపారు. చిగురువాడలోని గెట్ జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్పి రవి మనోహర్ చారి, మహిళా డీఎస్పీ శ్రీలత, సీఐ తమీమ్ అహ్మద్ పాల్గొని విద్యార్థులకు టీనేజ్ వయస్సులో ఎదురయ్యే ఆకర్షణలు, వాటి వెనుక ఉన్న కొన్ని వాస్తవ సంఘటనల తెలియజేశారు. అలాగే పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తూ సత్ప్రవర్తనతో ఇతరులకు ఆధారంగా నిలవాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గౌరవించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇదే సమయంలో జరిగే మోసాలపై జాగ్రత్తలు వహించాలని, సోషల్ మీడియా గ్రామంలో ఫేస్బుక్ ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలపై విద్యార్థులను అప్రమత్తం చేశారు. ప్రతి అమ్మాయి తన భద్రతను దృష్టిలో ఉంచుకొని సెక్స్ యాప్ ను వినియోగిస్తూ సురక్షితంగా ఉండాలని సూచించారు. పోలీసులు మహిళల భద్రతకు నిరంతరం కట్టుబడి ఉన్నారని తెలియజేశారు. ఏ సమస్య వచ్చిన వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెట్ కళాశాల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు, మహిళ శక్తి టీం సిబ్బంది విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని

# సందర్శించిన జడ్పీ సీఈవో

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జిల్లా జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం టిడిపి ముఖ్య నేతలతో మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్ మురళి, సుధాకర్ రెడ్డి, చంగల్రాయిరెడ్డి, గుణశేఖర్, వరప్రసాద్, మనోహర్ నాయుడు, తులసీరామ్ యాదవ్, ఆనంద్ రెడ్డి, చిట్టెమ్మ, యువ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# గురుదక్షిణామూర్తికి విశేష పూజలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి స్వామికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణామూర్తికి చందన, తైలాలు, క్షీరోధకాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరణలు చేశారు. హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# నేషనల్ అట్మాస్ఫిరిక్ రీసెర్చ్ లాబొరేటరీను సందర్శించిన కలెక్టర్



మొదటిపేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం గాదకి దగ్గర గల ఎన్ఏ ఆర్ఎల్ జాతీయ వాయు మండలీయ పరిశోధన ప్రయోగశాల కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 (ఒక వారం ) విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో జాతీయ వాయు మండలీయ పరిశోధన ప్రయోగశాల డైరెక్టర్ డా. అమిత్ కుమార్ పాత్రో , విజిలెన్స్ అధికారి రఘునాథ్, విజిలెన్స్ అవేర్నెస్ కమిటీ చైర్మన్ డా. చైతన్య జైన్, ఎన్ ఎ ఆర్ ఎల్ ఏవో మల్లిక మాధురి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. విజిలెన్స్ ప్రాముఖ్యత కార్యాలయ పనుల్లో జాగ్రత్త, పారదర్శకత అవసరమని తెలిపారు. ఎన్ ఏ ఆర్ఎల్ లో జరుగుతున్న పరిశోధన ముఖ్యంగా వాతావరణ అంచనా, తుఫానులు, పిడుగులు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులు వంటి సామాజిక ప్రయోజనాలకు సంబంధించిన పరిశోధనలను చేయడం అభినందనీయమన్నారు. దేశంలో వాతావరణ అంతరిక్ష పరిశోధనలను ముందుకు తీసుకెళ్ల డానికి పరిశోధన అభివృద్ధి కార్యకలాపాలను సాంకేతికత అభివృద్ధి చెంది జాతీయ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు.. ఎన్ ఏ ఆర్ ఎల్ పనులలో నిఘా అవగాహన యొక్క ప్రాముఖ్యత గురించి వివరంగా తెలపడం జరిగింది. కార్యకలాపాలు సామాజిక అనువర్తనాల కోసం ప్రయోగాత్మక గణన సౌకర్యాల వినియోగంపై, ముఖ్యంగా తీవ్రమైన వాతావరణం, తుఫాను ఉరుములు , మెరుపులతో సహా వాతావరణ అంచనాలను డైరెక్ట్ తో కలిసి అక్కడ పరిసరాలను అడిగి తెలుసుకుని ఆసక్తిగా పరిశీలించడం జరిగింది. ఎన్ ఏ ఆర్ఎల్ ధాన ప్రయోగాత్మక గణన సౌకర్యాలను సందర్శించడం జరిగింది. ఎన్ ఏ ఆర్ ఎల్ పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ హెచ్ పి సి వ్యవస్థను సందర్శించినప్పుడు, వాతావరణం తీవ్రమైన వాతావరణ సూచనపై పరిశోధన ఫలితాలు తిరుపతి జిల్లాలోని వ్యవసాయం అభివృద్ధి కార్యక్రమాలకు వాతావరణ అంచనాల పరిశోధన ఫలితాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. మొంథా తుఫాన్ వలన జిల్లాలో పెద్దగా నష్టం జరగలేదని, తుఫాన్ ప్రభావత విషయాల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేంతగా అవకాశం ఇలాంటి వాతావరణ పరిశోధన రీసెర్చ్ కేంద్రాల వల్లనే సాధ్యమైందని తెలిపారు. రీసెర్చ్ స్కాలర్లు తో మాట్లాడుతూ పరిశోధనలో ఆసక్తి చూపి దేశాభివృద్ధికి తోడ్పడాలని కేంద్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశోధనా పరంగా అందిస్తున్న అవకాశాలను ప్రోత్సాహక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. .. సమావేశం అనంతరం ఎన్ఏఆర్ఎల్ లో వాతావరణ పరిశోధన, రాడార్ పనిచేయు విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఏఆర్ఎల్ రీసెర్చ్ స్కాలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## శ్రీకాళహస్తి పట్టణం ముస్లిం యువత సాఫ్ట్వేర్ వైపు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ముస్లిం యువత విద్యకు దూరంగా ఉంటూ బలాదూర్ గా తిరుగుతూ తల్లి తండ్రులకు భారంగా ఉంటూ వచ్చిన ముస్లిం యువత కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సాఫ్టవేర్ సంబంధించి విశాఖపట్టణంలో ఆసియా లోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం అది చూసి ముస్లిం యువత భవిష్యతుపై ఆశలు చిగురించి సాఫ్ట్వేర్ వెబ్సైట్ క్రియేట్ చేసి మన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి యువతకు ప్రోత్సహిస్తున్న తీరు పై నమ్మకంతో ఎమ్మెల్యేతో కలిసి ఈరోజు వారు తయారు చేసిన యాప్ ను ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభించారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత సమయం వృధా చేయకుండా కొత్త కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని మీ ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్నా నేను ముందు ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల వృద్ధాశ్రమ సందర్శన



**కార్వేటినగరం (మేజర్న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు కేకేసీ హెూమియోపథిక్ మెడికల్ కాలేజీ, అధ్యక్షులు కె. కుప్ప య్య చెట్టి, ఉపాధ్యక్షులు కె. నరసింహరావు, ప్రిన్సిపాల్ డా. జి. సరవణన్ ఆధ్వర్యంలో, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ద్వారా విద్యా ఫీల్డ్ విజిట్ నిర్వహించబడింది. రాస్ ఓల్డ్ ఏజ్ హెూమ్, కర్వేటినగరంలో జరిగింది. సుమారు 80 మంది ఫైనల్ ఇయర్ మెడికల్ విద్యార్థులు ఈ సందర్శనలో పాల్గొ న్నారు. విద్యార్థులు వృద్ధాశ్రమ నివాసులతో మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులు మరియు జీవన విధానం గురించి వివరాలు సేకరించారు. అలాగే వృద్ధుల బ్లడ్ ప్రెషర్ మరియు బ్లడ్ షుగర్ పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ, సామాజిక సేవా భావన, మరియు కమ్యూనిటీ హెల్త్పై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థిని ప్రతిభ




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ చైతన్య పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న ఎన్ ప్రజ్ఞశ్రీ విద్యార్థిని సెకండ్ డ్రీమ్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పుదుచ్చేరిలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని మూడవ స్థానాన్ని గెలుపొంది కాంస్య పతకాన్ని చేజిక్కించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రూపాదేవి మాట్లాడుతూ నిరాయుధంగా శత్రువుని ఎదురించడంలో కరాటేకి మించిన విద్య లేదని, శారీరక, మానసిక దృఢత్వానికి కరాటే చాలా అవసరం అని తెలుపుతూ గెలుపు పొందిన విద్యార్థినిని అభినందించారు. ఏజీఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి విద్యతోపాటుగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా వారిలో క్రమశిక్షణ పెంపొందుతుందని తెలిపి చిన్న వయసులోనే ఇంతటి గొప్ప విజయాన్ని పొందిన ప్రజ్ఞశ్రీ ని అభినందించారు.

# ప్రవేటీకరణకు ప్రజలు వ్యతిరేకిస్తున్నారు : కిలివేటి

- రోసనూరులో కోటి సంతకాల సేకరణ
- బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లు మోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న కిలివేటి, కామిరెడ్డి

**పెళ్ళకూరు, మేజర్న్యూస్ :** రాష్ట్రములో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రవేటీకరణ చేస్తున్న విధానాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని సూళ్లూరుపేట వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి కిలివేటి సంజీవయ్య అన్నారు. మండలంలోని రోసనూరు, బంగారమ్మ పేట, నందిమాల గ్రామ పంచాయతీల నందు మెడికల్ కళాశాలనను ప్రవేటీ కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమానాన్ని వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లు మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి కిలివేటి సంజీవయ్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా



మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య రచ్చ బండ కార్యక్రమం నిర్వహించి గ్రామ ప్రజలతో ముఖా ముఖి గా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై. యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణకు ప్రజాదారణ ఎంతో విశిష్ట లభించిందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేట్ పరం చేస్తే ప్రజలకు తీవ్రమైన నష్టాలు కలుగుతాయని ప్రజలకు వివరించారు. పేద మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యను పొందే అవకాశం కోల్పోతారన్నారు. ఆసుపత్రిలో చికిత్స ఖరీదు గా మారి సాధారణ ప్రజలకు వైద్యం అందకపోవచ్చని తెలిపారు. పల్లె ప్రజలకు ఆరోగ్య సేవలు దూరమవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ వైద్య సిబ్బందికి ఉద్యోగ భద్రత దెబ్బతింతుందని తెలిపారు. అంతేకాక ప్రజారోగ్యంపై ప్రభుత్వ నియంత్రణ తగ్గిపోవడం వల్ల సమాజం మొత్తానికి నష్టం కలుగుతుందన్నారు. అందుకే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రైవేటీకరణ వివరిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం, మండల మహిళా అధ్యక్షురాలు పిల్లా శైలజా, మండల యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర, నియోజకవర్గ వాలంటీర్ వింగ్ శ్రీపురం మునిరాజ, బండి బాలు, అట్ల కృష్ణయ్య, మల్లాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నా భూమిని కాజేయాలని అగ్రవర్ణాల కుట్ర

**రొంపిచెర్ల మేజర్న్యూస్:** నా భూమి కాజేయాలని కొందరు అగ్రవర్ణాల వారు కుట్ర చేస్తున్నారని దళితుడు శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... రొంపిచెర్ల మండలం, చిచ్చిలివారి పల్లి గ్రామపంచాయతీ, గాజుల పల్లెకు చెందిన గుండ్లూరి కృష్ణయ్య కుమారుడు శ్రీనివాసులు తాత గుండ్లూరి ఎర్రయ్య పేరుతో 1929 సంవత్సరం ఫిబ్రవరి 17వ తేదీన సర్వే నెంబరు 1146-2 లో 2.35 ఎకరాల డీకేటీ భూమిని పట్టా ఇచ్చారు. ఈ భూమి హీన జాతి వారు తప్ప ఇతరులకు పరాధీనం చేయరాదని షరతులతో కండిషన్లతో పట్టా ఇచ్చారని తెలిపారు అయితే మా తాత ఎర్రయ్య 50 సంవత్సరాల క్రితం మృతి చెందారు మా తండ్రి గుండూరి కృష్ణయ్య 2013 వ సంవత్సరంలో మృతి చెందారని తెలిపారు దీంతో మా పెద్దల పేరుతో ఉన్న భూమిని నా పేరుతో బదిలీ చేసుకున్నానని తెలిపారు. ఆ భూమిపై పీలేరు బ్యాంకులో పంట రుణం కూడా తీసుకోవడం జరిగిందన్నారు. అయితే మా గ్రామానికి చెందిన దాసరి మునిరామయ్య నా సర్వే నెంబరు 1146 లో 59 సెంట్లు,



దాసరి వెంకటముని 1.10 ఎకరాలను, దాసరి చంద్రయ్య 59 సెంట్ల భూమిని 2016 సంవత్సరంలో అప్పటి రెవిన్యూ అధికారులు నా భూమిని వారికి ఆన్లైన్ చేసి, పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేశారని ఆరోపించారు. దీంతో తాను పీలేరు కోర్టుకు వేసి ఇంజక్షన్ ఆర్డరు కూడా తీసుకోవడం జరిగిందన్నారు. నా అనుభవంలో ఉన్న భూమిని అగ్రవర్ణాల వారు కాజేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తాను దళితుడు కాదని లేనిపోనీ ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై జిల్లా అధికారులు విచారణ చేసి తనకు న్యాయం చేయాలని దళితుడు శ్రీనివాసులు కోరుతున్నారు.

## సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్కు జనసేన నాయకుడు వినతి పత్రం

**కార్వేటినగరం మేజర్న్యూస్:** కార్వేటినగరం మండలం గ్రామపంచాయతీ పద్మ సరస్సు గ్రామానికి ఆనుకొని ఉన్న పాముల బోట కాలువ మరమ్మతు చేసి తెగిన ఘటన ఆధునికరించాలన్నారు. కార్వేటినగరం పంచాయితీ బంద్రేవు అరుంధతి వాడకు భవన కార్మికుడు నాగరాజు కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని మరియు పక్క ఇల్లు మంజూరు చేయాలని, పాలసముద్రం మండలం వెంగళరాజు కుప్పం పంచాయతీ వీర్ల గుడి దళితవాడ చెందిన బాబు కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని పక్క ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్



కుమార్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పొన్న యుగంధర్, వినతి పత్రం అందజేశారు. త్వరలో కూటమి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గం యువజన కార్యదర్శి అన్నామలై, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, పాలసముద్రం మండల అధ్యక్షుడు లతీష్, నిరుపేదలైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టీటీడీ నిధుల వినియోగం భక్తుల కోసమే

-కాణిపాకంలో 25 కోట్ల నిధుల ఖర్చు సరికాదు
-దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క నిధులను భక్తుల అవసరాలకు మాత్రమే ఖర్చు చేయాలి తప్ప కాంట్రాక్టర్ల కోసం కాదని, మొన్నటి రోజున టీటీడీ పాలకమండలి సమావేశంలో కాణిపాకంలో 25 కోట్లు వెచ్చించి వసతి సముదాయం, కళ్యాణ మండపాలు నిర్మించడానికి తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఇప్పటికే గణేష్ సదన్, వినాయక సదన్ పేరుతో రెండు అతిథి గృహాలు 200 గదులు కలిగి ఉన్నాయన్నారు. అదేవిధంగా కాణిపాకం దేవస్థానంకు చెందిన కళ్యాణ మండపాలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. ఇప్పటివరకు ఆ వసతి గృహాల్లో



పూర్తిస్థాయిలో గదులు నిండిన దాఖలాలు ఇప్పటివరకు లేవన్నారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో టీటీడీ ఈవోగా ఉంటూ అవినీతికి పాల్పడిన ధర్మారెడ్డి పైన ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. త్వరలో టీటీడీలో జరుగుతున్న అవినీతిపై తిరుపతి ఏడి బిల్డింగ్ ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చిత్తూరు శివశంకర్, చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల లోకేష్ రెడ్డి, ఎన్ఎస్యుఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, తిరుపతి నగర ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, రవి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు**

**-ఓజిలి పోలీస్ స్టేషన్లో అమరవీరుల వారోత్సవాలు**
**-ఓజిలి ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు**
**- భారీగా రక్తదానం చేసిన యువత**



**ఓజిలి,మేజర్ న్యూస్** రక్తదానం ప్రాణదానంతో సమానమని నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు అన్నారు. ఓజిలి పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా గురువారం నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు ఆదేశాలతో నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు అధ్యక్షతన ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు, నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు చేతుల మీద రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు , ఓజిలి ఎస్సై కె శ్రీకాంత్, దొరవారి సత్రం ,అజయ్ కుమార్, పెళ్లకూరు ఎస్సై నాగరాజు,ఓజిలి మండల లోని నలుమూలలో నుంచి పెద్ద సంఖ్యలో యువత పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ కలిసి 100 మందికి పైగా రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పోలీస్ అమరవీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోలీసుల త్యాగాలు, బలిదానాలను ప్రజలు గుర్తించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలన్నారు. అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు సకాలంలో రక్తం అందక చాలా మంది మృత్యువాత పడుతున్నారన్నారు. యువత సన్మార్గంలో పయనించి శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడా లని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పోలీసులకు సహకరిం చాలన్నారు.ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు ఉండవని, పోలీసులు ప్రజల కోసమే 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారన్నారు. అనంతరం మృతి చెందిన పోలీస్ అమరవీరులకు మౌనం పాటించారు. అనంతరం రక్తదానం చేసిన యువత యువకులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రశంస పత్రం అందజేశారు. ఓజిలి ఎస్సై కె శ్రీకాంత్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓజిలి ఎస్సై కె శ్రీకాంత్,దొరవారి సత్రం ఎస్సై అజయ్ కుమార్, పెళ్లకూరు ఎస్సై నాగరాజు, పోలీస్ సిబ్బంది, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు గండ్రాజుపల్లె విద్యార్థి యాసిర్

**పలమనేరు మేజర్ న్యూస్** గంగవరం మండలానికి చెందిన గండ్రాజుపల్లె 8వ తరగతి విద్యార్థి ఎస్. యాసిర్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు నాగరాజు తెలిపారు. జిల్లా స్థాయిలో గురువారం నిర్వహించిన సెపక్ టక్రా అనే అంతర్జాతీయ క్రీడా పోటీలకు అండర్-14 కేటగిరీ తరపున ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజ, వ్యాయమ ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థియాసిర్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కాగా ఈ పోటీలు జిల్లాలోని ఎస్.ఆర్.పురం మండలం గంగమ్మగుడి జెడ్పీ హైస్కూల్ లో నిర్వహించారు. విద్యార్థి యాసిర్ కృషి, పట్టుదలతో విజయాన్ని సాధించడం పట్ల ఆ పాఠశాల కుటుంబం గర్వంగా భావిస్తోంది. తదుపరి రాష్ట్ర స్థాయి సెపక్ టక్రా పోటీలు నవంబర్ 2, 3, మరియు 4 తేదీలలో అనంతపురంలో జరగనున్నాయి. యాసిర్ ఈ పోటీల్లో కూడా ప్రతిభ కనబరచాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.





## మోహన్ బాబు యూనివర్సిటీ 253 మంది

# విద్యార్థులు సిటిఎస్ కు ఎంపిక

**విద్యార్థులను అభినందించిన మోహన్ బాబు , మంచు విష్ణు**

**చంద్రగిరి మేజర్న్యూస్**, మోహన్ బాబు విశ్వవిద్యాలయం విద్యార్థులకు మరో గర్వకారణమైన విజయాన్ని అందించింది. మొత్తం 253 మంది విద్యార్థులు కాగ్నిజెంట్ టెక్నాలజీ సర్వీసెస్ లో ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 4 లక్షల నుండి 6.75 లక్షల వరకు జీత ప్యాకేజీ లభించింది. ఈ విషయాన్ని కెరీర్ డెవలప్మెంట్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ డా. కె. ఢిల్లీబాబు ప్రకటించారు. చాన్సలర్ పద్మశ్రీ డా.ఎం. మోహన్ బాబు , ప్రో-చాన్సలర్ విష్ణు వర్ధన్ బాబు , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి , వైస్ చాన్సలర్ డా. నాగరాజ్ రామ్ రావు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. సారది ,రవి శేఖర్ పాల్గొన్నారు.

# పోలీసుల అమరవీరుల త్యాగాలు అనిర్వచనీయం

**మానవసేవే మాధవ సేవ అని నిరూపించిన పెళ్లకూరు ఎస్సై కె.నాగరాజు**



**పెళ్లకూరు మేజర్ న్యూస్:** అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు ఆదేశాలతో నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు అధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అమరవీరుల వారతోత్సవాలు సందర్భంగా పెళ్లకూరు ఎస్సై కె.నాగరాజు రక్త శిబిరంలో పాల్గొని మానవ సేవే మాధవ సేవ అని నిరూపించారు.పెళ్లకూరు మండలం పరిధిలోని ఎం.ఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ యాజమాన్యం కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమమానికి సహకరించారు. నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, సిఐ సంగమేశ్వర రావులచే శభాష్ అనిపించుకొని ఎస్సై నాగరాజు వారి దగ్గర ప్రశంస పత్రం అందుకున్నారు.

# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు మండలంలో మండల స్థాయి రాజ్యాంగ దినోత్సవ పోటీలు ఈ రోజు గవర్నమెంట్ హై స్కూల్ జరిగినది.ఈ పోటీలలో వ్యాస రచన పోటీలలో కె. అనుశ్రీ 9 వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)పలమనేరు వక్తృత్వపు పోటీలలో పి.రోహిత్ 9 వ.తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలమాసినపల్లి, క్విజ్ పోటీలలో విష్ణువర్ధన్,భరత్, అఫాన్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలమాసనపల్లి ప్రథమ స్థానంలో నిలిచారు.వీరు 31.10.2025వ తేదీన గవర్నమెంట్ హై స్కూల్ పలమనేరులో జరిగే నియోజకవర్గస్థాయి పోటీలలో ఉంటుంది.మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారులు లీలారాణి, బాలసుందరం, హై స్కూల్ హెడ్ మాస్టర్ షంషేర్ అభినందించారు. అదే విధంగా నియోజకవర్గ స్థాయిలోని 5 మండలాలైనపలమనేరు ,గంగవరం, బైరెడ్డిపల్లి, పెద్దపంజాణి, వీ.కోట లలో మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి పోటీలు 31. 10. 2025 వ తేదీన గవర్నమెంట్ హై స్కూల్, పలమనేరు వేదికగా నిర్వహించడం జరుగుతుంది. నియజకవర్గ స్థాయిలో గెలుపొందినవారు. జిల్లా స్థాయి కి ఎంపిక చేయబడతారు. నియోజకవర్గ స్థాయిలో (1)ఎస్సయ్ రైటింగ్ -3 టాప్పర్స్ (2)ఎలక్యూషన్ -3టాప్పర్స్ ఇందులోని 6 మందికి క్విజ్ నిర్వహించి ఒక్కరిని మాత్రమే సెలెక్ట్ చేయాలి.టాపిక్స్ ఎస్సయ్ రైటింగ్ : హిస్టరీ బిహైండ్ మేకింగ్ అఫ్ ఇండియన్ కన్స్టిట్యూషన్ ఎలాక్యూషన్: మేకింగ్ ఇండియా ప్రు

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి



**పలమనేరు మేజర్ న్యూస్** ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం స్టూడెంట్ ఇండక్షన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వెంకటేశులు మాట్లాడుతూ... కళాశాలలో వివిధ రకాల సదుపాయాలు కలవని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే సాధించ లేనిది అంటూ ఏమీ లేనిదని తెలిపారు. విద్యార్థుల మధ్య ఎటువంటి రాగద్వేషాలు ఉండకూడదని తెలిపారు. సహకారం లేని విద్య వ్యర్థమని తెలిపారు. దేశానికి వెన్నెముక యువతని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. సర్వోత్తమ అభివృద్ధికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ సమన్వయకర్త డాక్టర్ జయశంకర్, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ బెనజీర్, అధ్యాపకులు డాక్టర్ శశికళ, సురేష్, కిరణ్, డాక్టర్ రాజేష్, రజని, సుధారాణి, మునీశ్వరి, రెడ్డప్ప, జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**పెళ్లకూరు మేజర్ న్యూస్** రాష్ట్ర స్థాయిలో జరగనున్న క్రీడా పోటీలకు మండలంలోని రోసనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు ఎంపిక అయ్యారని క్రీడా కోచ్ ఉదయ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి కె ముత్యాల్ ను సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అభినందించారు.



## వెంకటగిరి బంగారుపేట కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.40వేలు జరిమానా

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా పరిధిలోని వెంకటగిరి బంగారుపేట వద్ద జరిగిన ఘోర నేరానికి సంబంధించి, నిందితుడు సర్వేపల్లి అంజయ్య, ( 43) వెంకటగిరి పట్టణం మండలం, పోక్సో కోర్ట్, నెల్లూరు గురువారం జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.40,000 వేల రూపాయల జరిమానా విధించింది. వివరాలు ఇలా ఉన్నాయి వెంకటగిరి పోలీస్ స్టేషన్ పోక్సో యాక్ట్ 2012 అప్పటి డీఎస్పీ ఎం. రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముద్దాయిని పట్టుకొని అరెస్ట్ చేశారు. తదుపరి పర్యవేక్షణ: ప్రస్తుత డీఎస్పీ డాక్టర్ పి. గీత కుమారి పర్యవేక్షణలో,సీఐ ఎ.వి. రమణ, ఎస్ఐ జి. ఏడు కొండలు, కోర్ట్ లైసన్ ఆఫీసర్ ఎం.ఏ. బాదుషా, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ ఇ. అమరుబాబు సమగ్ర సాక్ష్యాలను సమర్పించి, నేర నిరూపణలో కీలక పాత్ర పోషించారు.ప్రాసిక్యూషన్ తరపున వాదనలు: పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. చంద్రశేఖర్ వాదించారు.తీర్పు జడ్జి సిరిపి రెడ్డి సుమ విచారణ పూర్తిచేసి, నిందితుడికి జీవిత ఖైదు రూ.40,000 జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోలేరని ఈ తీర్పు మరోసారి నిరూపించింది. తిరుపతి జిల్లా పోలీసులు దృఢమైన సాక్ష్యాలతో, సమగ్రమైన దర్యాప్తుతో నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చేస్తున్నారు."అని అన్నారు.గుడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్" ద్వారా ప్రతి కేసును క్రమపద్ధతిగా పర్యవేక్షిస్తూ, నిందితులకు కఠిన శిక్షలు పడేలా సమర్థవంతంగా వ్యవహరిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. బాధితులకు న్యాయం అందేలా సాక్ష్యాధారాలను సేకరించి, న్యాయస్థానంలో నిరూపించడంలో తిరుపతి జిల్లా పోలీసుల కృషి ఫలించిందని అన్నారు ఇలాంటి కేసుల్లో శీఘ్ర విచారణ, బలమైన సాక్ష్యాల సమర్పణద్వారా ఇప్పటికే పలు నేరస్థులకు శిక్షలు విధించబడినట్లు పేర్కొన్నారు.

## పసల గుర్రప్పు చెట్టి కాలేజీలో సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులు

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** నాయుడుపేట గుర్రప్ప శెట్టి కాలేజీలో సమస్యలతో మహిళా విద్యార్థుల బాధపడుతున్నారని తెలుసుకున్న సిఐటియు నాయకులు ప్రిన్సిపాల్ అర్జీ సమర్పించారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మమ్మ మాట్లాడుతూ కళాశాల ఒక దగ్గర హాస్టల్ ఒక దగ్గర అని ఆడపిల్లల పై జరుగుతున్న ప్రమాదాలు నిరంతరం సోషల్



మీడియాలో చూస్తున్నాము అటువంటి తరుణంలో హాస్టలకి ఐదు కిలోమీటర్ల దూరం పెట్టడంతో రైల్వే ట్రాక్ దాటి వస్తున్నప్పుడు ఆడపిల్లలకు సెక్యూరిటీ లేక ఇబ్బందులు పడుతున్నారని అదే కాలేజికి సంబంధించిన స్థలం ఉన్నప్పుడు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు కళాశాల సంబంధించిన స్థలంలో హాస్టల్ కట్టి ఏర్పాటు చేస్తే సెక్యూరిటీ ఉంటుందని ఆ కాలేజీలో వసతులు లేవని ఆడపిల్లలు బాత్రూం కి పోతే దురవాసనను ఎదజల్లుతుందని సుభ్రం చేసే చీపర్లు అటెండర్లు లేరని ప్రిన్సిపాల్ చెప్పడం విడ్డూరంగా ఉందని ఇన్ని ఇబ్బందులతో ఆ కాలేజీలో ఉన్న ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుంటే ఈ ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఎందుకు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని వెంటనే బాత్రూములకు శుభ్రం చేసేందుకు చీపర్లను అటెండర్ లను ఆశాలను ఏర్పాటు చేయకపోతే మహిళా సంఘం సిఐటియు ప్రజా సంఘాలతో పెద్ద పోరాటం చేపడుతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శివకవి ముకుందా ఆటో యూనియన్ జిల్లా నాయకులు సతీష్ పరిశ్రమల నాయకులు ఎస్.కె అబ్దుల్లా మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి విజయమ్మ శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటు మోహన్‌బాబుని కలిసిన దేవస్థానం పాలకమండలి సభ్యులు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ లైసెన్స్ కొరకు శ్రీకాళహస్తి ఆర్టీఓ ఆఫీస్ కు వచ్చిన ప్రముఖ సినీ నటులు మంచు మోహన్ బాబుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సతీమణి శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు కోలా విశాలాక్షి కలవడం జరిగిందిలి అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులై నందున కోలా విశాలాక్షిని మోహన్ బాబు సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే దంపతుల పరామర్శ

శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని చల్లపాలెం గ్రామానికి చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ వంకాయలపాటి బత్తిరెడ్డి సోదరి వాకా మంగమ్మ దశదినకర్మకు గురువారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే దంపతులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.



కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, బత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయ వంతం చేద్దాం... పేదలకు పంపిణీ చేద్దాం



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 31 గురువారం సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో సిఐ మురళీ క్రిష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ డాక్టర్ చింతా రమేష్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రక్త దానం చేయడానికి సూళ్లూరుపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలేజీలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అదేవిధంగా పట్టణంలో ఉన్న వివిద సంఘాల యువకులు వచ్చి రక్త దానం చేసి సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రక్తం అవసరం ఉన్న వాళ్ళకు ఉచితంగా సరఫరా చేసేందుకు యువతీ , యువకులు ముంద కు రావాలని కోరారు. మనమందరం రక్త దానం చేద్దాం... పేదలకు ఉచితంగా పంపిణీ చేద్దామని అన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం : డీఎస్పీ చెంచు






**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేస్తే, నలుగురు ప్రాణాలను ఆపద సమయంలో కాపాడవచ్చని నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు అన్నారు. పోలీసు అమరవీరుల దినో త్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్స వాల్లో భాగంగా నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిలో పోలీసులు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదానం చేయడం గర్వకారణమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు పోలీస్ శాఖ చేసిన ఈ కార్యక్రమం పేద ప్రజలకు పెద్ద సహాయం అవుతుందని అభినందించారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల దినోత్సవ వారోత్సవాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపత్సమయాల్లో రక్తం లభించక అభాగ్యులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు.పోలీసు అమరవీరు ల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అ త్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్ల వ్వుడూ అందుబాటులో ఉంటామ ని ఈ కార్యక్రమం ద్వారా తెలియ జేశామన్నారు.పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాల ని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీ సులతో భాగస్వామ్యం కావాలని డీఎస్పీ చెంచు బాబు విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రా ణదానమని ప్రమాదాల బారిన ప డిన క్షతగాత్రులకు అత్యవసర స మయంలో ఎందరో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితి రాకుండా అవస రమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదా నం చేయడం సంతోషకరమైన వి ష యమన్నారు. తలసేమియా పిల్లల కు ఉపయోగపడే విధంగా స్వచ్ఛం ద సంస్థ వారు కూడా దాతల నుం డి రక్తాన్ని సేకరించారన్నారు. ఈ రక్తదాన శిబిరానికి నాయుడుపేట డివిజన్లోని పోలీసులు, ప్రజలు పాల్గొనడం సంతోషించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట అర్బన్ సీఐ బాబి, ఎస్సై ఆది లక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందిస్తాం : ఏవో

పెళ్లకూరు మేజర్ న్యూస్: యూరియాను మండలంలో ఉన్న ప్రతి ఒక్క రైతుకు అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ భారతి అన్నారు. ఈ సందర్భంగా యూరియా పంపిణీ కార్డు తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు



యూరియాను పంపిణీ చేశారు.చెంబేడు పంచాయతీకి మొదటి విడతగా 400 బస్తాలు రావడం జరిగిందని సీరియల్ నెంబర్ ప్రకారం యూరియా పంపిణీ చేసారాని కార్డు తీసుకున్న రైతుకు రెండో విడుత యూరియా వస్తే అందించడం జరుగుతుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు,చింతా మల్లికార్జున రెడ్డి,పాలచురు గిరి యాదవ్,నాగార్జున,చందు రైతులు పాల్గొన్నారు.

## ఎన్.ఏస్.ఆర్ కాలనీ రైల్వే గేటు సమస్య పరిష్కారం చేయాలి

**-రైల్వే గేటు సమస్య పరిష్కారం అయ్యేవరకు ఆందోళన ఉధృత చేస్తాం**
**- ఎన్.ఏస్.ఆర్ కాలని వాసుల ఆర్డిఓ కిరణ్మయి వినతి**





**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని ఎన్ఎస్ఆర్ కాలనీ రైల్వే గేటు సమస్యపై సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి ఆధ్వర్యంలో రెవెన్యూ, రైల్వే, మున్సిపల్ అధికారులు జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని కాలనీవాసులతో నిర్వహించారు. ముందుగా కాలనీవాసులు మాట్లాడుతూ సుమారు 500 కుటుంబాలకు పైగా ఎన్ఎస్ఆర్ కాలనీలో 78వ రైల్వే గేట్ ద్వారానే రాకపోకలు సాగిస్తు ఉండేవారమని అయితే ఒక ఎటువంటి సమాచారం లేకుండా ఇక్కడ ఉన్న రైల్వే గేట్ మూసివేసి సుమారు 5 కిలోమీటర్ల మేర ప్రయాణించే విధంగా వినమాల వరకు రహదారిని ఏర్పాటు తమను ఇబ్బందులు గురిచేస్తున్నామని ఆర్డిఓ దృష్టికి తీసుకువచ్చారు. గత మూడు నెలలుగా ఇక్కడ ఉన్న రైల్వే గేటును సైతం మూసివేసి కంకర రాళ్లు, పెద్ద పెద్ద రాళ్లను రహదారిపై అడ్డుగా వేసి రాకపోకలను అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ప్రతినిత్యం సుమారు 200 మంది విద్యార్థులు ప్రమాద భారీతంగా ఉన్న రైల్వే ట్రాక్ దాటుకుని పట్టణంలోకి రావాల్సి వస్తుందని అన్నారు. అంతేకాకుండా మహిళలు అనేకమంది రోజు కూలి వెళ్లేందుకు ఈ రైల్వే గేటు ద్వారానే వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఎన్ఎస్ఆర్ కాలనీవాసులకు రైల్వే అండర్ బ్రిడ్జి గాని ప్రత్యామ్నాయ రహదారి గానీ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తునయుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని కాలనీవాసులు ఆర్డీవోకు వివరించారు. సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తామని వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాగర్ల రాజేంద్ర, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, రైల్వే పిడబ్ల్యుడి నజీర్, ఎస్ఐ ఆదిలక్ష్మి, రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

## అంజూరు సుబ్రహ్మణ్యంకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నెలవల, మాజీ ఎమ్మెల్యే కిలివేటి

**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న ఆంధ్ర ప్రభ సీనియర్ రిపోర్టర్ అంజూరు సురేష్ , తండ్రి అంజూరు సుబ్రమణ్యం, గత కొంత కాలంగా అనారోగ్యంతో భాధపడుతూ బుదవారం స్వర్గస్తులైనారు. సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెల వల విజయ శ్రీ వారి నివాసానికి చేరుకుని సుబ్రమణ్యం పార్దు దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రిపోర్టర్ సురేష్ కుటుంబానికి ప్రగాడ సాను భూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే తో పాటు భర్త పార్థసారది, సూళ్లూరు ఎయమ్ సి ఛైర్మెన్ ఆకుతోట రమేష్, సుదాకర్ రెడ్డి, సూళ్లూరుపేట సహకార సంఘం అధ్యక్షుడు ఎ.జి . కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

చేరుకుని సుబ్రమణ్యం పార్దు దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సురేష్ కుటుంబానికి ప్రగాడ సాను భూతిని తెలియజేశారు. పట్టణంలోని ఆంధ్రప్రభ రిపోర్టర్ అంజూరు సురేష్ తండ్రి అంజూరు సుబ్రహ్మణ్యం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి స్వర్గస్తులైనారు. ఈ సమాచారం తెలుసుకున్న కిలివేటి సంజీవయ్య వారి నివాసం వద్దకు చేరుకుని వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.సంజీవయ్య వెంట నివాళులర్పించిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ మీజూరు రామకృష్ణారెడ్డి, అద్దూరు రవి తదితరులు పాల్గొన్నారు.

**అంజూరు సుబ్రహ్మణ్యంకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి..**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న ఆంధ్ర ప్రభ సీనియర్ రిపోర్టర్ అంజూరు సురేష్ , తండ్రి అంజూరు సుబ్రమణ్యం, గత కొంత కాలంగా అనారోగ్యంతో భాధపడుతూ బుదవారం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వారి నివాసానికి



